# జనవాహిని



జీవితం అంటే ఏంటో తెల్సింది..

8లో ఆ శరీరాకృతులంటే నచ్చవు :శృతిసనన్

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -36 - మంగళవారం 31-10-2023 పేజీలు -4. వెల రూ.2/-

## ఎన్నికల వేళ చేరికలకు మాస్టర్ ప్లాన్

- నాగం, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఆహ్వానం
- కాంగ్రెస్‌లో అవమానాలతో బిఆర్ఎస్‌లో చేరిక
- అధినేతలతో నేరుగా చర్చించిన నాగం, విష్ణువర్ధన్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్30 **జనవాహిని**
తెలంగాణ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కొత్త వ్యూహంతో దూసుకెళ్తోంది. ఓ వైపు ముమ్మరంగా ప్రచారం చేస్తూనే, మరో వైపు ఇతర పార్టీల అసంతృప్తులను తమ పార్టీలో చేర్చుకునే దానిపై దృష్టి పెట్టారు. తాజాగా నాగం జనార్దన్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిలను పార్టీలోకి చేర్చుకోవడంలో వ్యూహం దాగివుంది. తద్వారా ఆ నేతల బ్యాక్ గ్రౌండ్, వారి రాజకీయ అనుభవం, ఆయా నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు తమకు ఎన్నికల్లో ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. సీఎం కేసీఆర్ సహా ఇతర నేతలంతా ప్రచారంలో నిమగ్నమైనప్పటికీ, అసంతృప్తులపై దృష్టి సారిస్తూ వారిని తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.



## రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదు

- కేటీఆర్ పగటి కలలు కంటున్నాడు
- నిరుద్యోగుల పాలిట యమపాశంలా బీఆర్ఎస్ ప్రభుత్వం
- అప్పుడే టీఎస్?పీఎస్?సీ ప్రక్షాళన ఎందుకు చేయలేదు
- మళ్లీ అధికారంలోకి వస్తే ప్రక్షాళన చేస్తామనటం హాస్యాస్పదం
- ఇప్పుడు ఎన్నికల సమయంలో కావడంతో కొత్త రాగం

2లో

## కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాల దాడి

మిగతా 2లో

- దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా: మంత్రి కేటీఆర్
- ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి గర్హనీయం : మంత్రి గంగుల
- కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- హత్యాయత్నంలో రాజకీయ కుట్ర ఉందన్న మంత్రి హరీశ్ రావు
- కొత్త ప్రభాకర్ రెడ్డి తరలింపుని పరామర్శించిన హరీశ్‌రావు



హైదరాబాద్,అక్టోబర్30 **జనవాహిని**
కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిరాశలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భౌతికదాడులకు దిగుతోందని మండిపడ్డారు. తమ నేతలను భౌతికంగా అంతం చేసేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. థర్డ్ రేట్ క్రిమినల్‌ను టీ పీసీసీ

## పోచారం' లక్ష్మీపుత్రుడు..

- బాన్సువాడ 'బంగారు' వాడలా తయారైంది
- శ్రీనివాస్‌రెడ్డి గౌరవప్రదమైన వ్యక్తి
- మా అందరికీ మార్గదర్శకంగా ఉన్నారు
- తిరిగిన కాలు ఊకోదు.. చేసిన చేయి ఊకోదు
- పని చేసే అలవాటు కాబట్టి శ్రీనివాస్‌రెడ్డి తపన పడుతుంటారు
- పోచారం బాన్సువాడలో 11వేల డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించారు
- సమైక్య పాలకులు నిజాంసాగర్‌ను సర్వనాశనం
- బాన్సువాడ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్


2లో


2లో

### తెలంగాణకు పట్టిన
## చీడపీడ వదలాలి

కోదండరామ్ సహకారం అవసరం
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
టీజేఎస్ కార్యాలయంలో కోదండరాంతో సమావేశం



## ఆగమాగం కావద్దు

- ఆలోచించి ఓట్లు వేయాలి
- పదేళ్లలో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో చూడాలి
- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాల కొలిమి తప్పదు
- నిజాంసాగర్‌ను నిండా ముంచినోళ్లను నమ్మొద్దు
- దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడు దారుణం
- మేం తలచుకుంటే దుమ్ము కూడా మిగలదు
- ప్రజాశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్ విమర్శలు



నిజామాబాద్,అక్టోబర్30 **జనవాహిని**
టు ఒక బ్రహ్మాస్త్రం అని దాన్ని సరైన పద్ధతుల్లోనే వాడితేనే మన తలరాత మారుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గత పదేళ్లో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో మీ కళ్లముందే ఉందని అన్నారు. కాంగ్రెస్‌ను నమ్మకుంటే మళ్లీ కష్టాల కొలిమిలో పడతామని హెచ్చరించారు. దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అసెంబ్లీకి మూడోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు వచ్చినప్పుడు అనే పార్టీలు వస్తాయి.. అనేక మంది నాయకులు అనేక మాటలు చెప్తారు. కానీ ఆలోచన చేసి ఓటు వేయాలి. ఆగమాగం కావొద్దు. సొంత విచక్షణతో ఓటు వేయాలి. ఎవరో చెప్పారు అని ఓటేస్తే పరిస్థితి ఉల్టాపల్టా అవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల కింద మన పరిస్థితి ఎలా ఉండే.. ఇవాళ ఎలా ఉందో ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు. జుక్కల్ నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతం.. కారు చీకటి, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. దూర ప్రాంతాలకు వలసపోయిన పరిస్థితి. రైతులు అప్పులు కట్టలేక, బోర్లు వేయలేక ఆత్మహత్య చేసుకున్న

మిగతా 2లో

## ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం



- ఎన్నికల ప్రచారంలో ఉండగా కత్తితో దాడి
- దౌల్తాబాద్ మండలం
- సూరంపల్లిలో ఘటన
- మెరుగైన చికిత్సకై సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలింపు
- దాడి ఘటనలో కేసు నమోదు
- ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన గవర్నర్
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశం

వివరాలు 2లో




2లో

## 'ఆపరేషన్ తెలంగాణ'..

- గెలుస్తామని హస్తం నేతల ధీమా
రంగంలోకి దిగిన కాంగ్రెస్ జాతీయ స్థాయి అగ్రనేతలు
తెలంగాణలో సైతం పాగా వేసేందుకు పావులు

## ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

### నవంబరు 10 వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం




అమరావతి,అక్టోబర్30 **జనవాహిని** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదో తరగతి పబ్లిక్ పరీక్షల పరీక్ష ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం పొడిగించింది. అక్టోబరు 28వ తేదీతో పరీక్ష ఫీజు గడువు ముగియడంతో తాజాగా నవంబరు 10 వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానందరెడ్డి తెలిపారు. నవంబరు 10వ తేదీ వరకు ఎటువంటి అపరాద రుసుం లేకుండా చెల్లించవచ్చని ఆయన తెలిపారు. నవంబర్ 16వ తేదీలోపు అపరాధ రుసుం రూ.50తో, రూ.200తో నవంబర్ 22వ తేదీలోపు, రూ.500తో నవంబర్ 30 వరకు పదో తరగతి పరీక్షల ఫీజు చెల్లించవచ్చని

మిగతా 2లో




## చంద్రబాబుపై సీఐడీ మరో కేసు నమోదు

- చంద్రబాబును వెంటాడుతున్న పాపాలు
- రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ చేయాలని కంకణం కట్టుకున్నబాబు
- నాడు అక్రమంగా, ఇష్టానుసారంగా మద్యం కంపెనీలకు అనుమతులు
- తనవాళ్లనుకున్న వారికి అడ్డగోలుగా అనుమతులు

2లో

# ఎన్నికల వేళ చేరికలకు మాస్టర్ ప్లాన్

(మొదటి పేజి (తరువాయి)

తాజాగా, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టిక్కెట్ దక్కకపోవడంతో హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో సోమవారం మంత్రి హరీష్ రావు భేటీ అయ్యారు. స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి బీఆర్ఎస్ లో చేరాలనిఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఆదివారం విష్ణువర్ధన్ రెడ్డి సీఎం కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. జంట నగరాల్లో పీజేఆర్ అంటే తెలియని వ్యక్తి ఉండరని, కార్మికులకు, ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారని హరీష్ రావు కొనియాడారు. అలాంటి నేత వారసుడికి నేడు కాంగ్రెస్ పార్టీ ఎనలేని అన్యాయం చేసిందని విమర్శించారు. పార్టీలో శ్రమించిన వారికి గుర్తింపు లేకపోవడం వల్లే సీనియర్ నేతలు అసంతృప్తికి గురవతున్నట్లు చెప్పారు. విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరేందుకు అంగీకరించారని, త్వరలోనే ఆయన గులాబీ కండువా కప్పుకొంటారని పేర్కొన్నారు. నాగం జనార్ధన్ రెడ్డి, విష్ణులకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కొద్ది రోజులైతే గాంధీ భవన్ నే అమ్మేసే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ లో కేడర్ బాగానే ఉన్నా, నేతలే అమ్ముడు పోతున్నారని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన



వారికి సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ నుంచి జనగాం టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ టికెట్ కేటాయించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో తనను అవమానించారని, బీసీ నేతలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఆయన్ను మంత్రి కేటీఆర్ కలిసి బీఆర్ఎస్‌లో చేరాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం ప్రగతిభవన్‌లో కేసీఆర్‌ను పొన్నాల దంపతులు కలిసి చర్చించిన అనంతరం జనగామ సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్ కండువా కప్పుకొన్నారు. పొన్నాల బాటలోనే నాగర్ కర్నూల్ టికెట్ ఆశించి రాకపోవడంతో సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కొత్తగా వచ్చిన వారికే పార్టీ టికెట్ ఇస్తుందని, కష్టపడి పని చేసిన వారికి మొండిచేయి చూపించిందని నాగం మండిపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ నాగంతో భేటీ అయ్యారు. బీఆర్ఎస్ లోకి రావాలని ఆహ్వానించారు. దీంతో నాగం జనార్ధన్ రెడ్డి త్వరలోనే గులాబీ కండువా కప్పుకొంటారని తెలుస్తోంది.

## ఎన్నికల్లో
## ఆగమాగం కావద్దు

(మొదటి పేజి (తరువాయి)

పరిస్థితి. అవన్నీ మనం చూశాం. నేను 27 బోర్లు వేస్తేకానీ నీళ్లు రాలేదు. అలాంటి బాధలు మనం అనుభవించాం అని కేసీఆర్ గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణలో మిషన్ కాకతీయ కింద చెరువులను బాగు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టుకున్నాం. ప్రాజెక్టుల ద్వారా నీళ్లు తెచ్చుకుంటున్నాం. 100 ఏండ్ల కింద నిజాం రాజు నిజాం సాగర్ కట్టారు. సమైక్య పాలకుల రాజ్యంలో నిజాంసాగర్ ఎండిపోయింది. మన బాధలు ప్రపంచానికి తెలియాలని ఎండిపోయిన నిజాం సాగర్‌లోనే తెలంగాణ ఉద్యమం మీటింగ్ పెట్టుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. ఇలా ఎన్నో బాధలు పడ్డ తర్వాత 2000లో ఉద్యమానికి శ్రీకారం చుడితే.. 2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తు కలిసిందని కేసీఆర్ గుర్తు చేశారు. 2004లో కాంగ్రెస్ తెలంగాణకు దోఖా చేసింది. అప్పుడే తెలంగాణ ఇస్తే బాగా బాగుపడేవాళ్లం. 14 ఏండ్లు పోరాటం చేయాల్సి వచ్చింది. దగా చేశారు. నేనే నడుం కట్టి కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా అని ప్రకటన చేసి ఆమరణ దీక్ష చేపడితే దిగివచ్చి ప్రకటన చేశారు. మళ్లీ ఇబ్బందులు పెట్టారు. తర్వాత ఉద్యమం చేస్తే దిగివచ్చి తెలంగాణ ఇచ్చారని కేసీఆర్ తెలిపారు. ఒకదాని తర్వాత ఒక సమస్యను పరిష్కారం చేసుకుంటూ వచ్చామని కేసీఆర్ స్పష్టం చేశారు. జుక్కల్‌లో మంచినీళ్ల బాధలు చూశాం. కానీ ఇవాళ మిషన్ భగీరథతో మంచినీళ్లు ఇస్తున్నాం. ఈ పథకం విజయవంతం జరుగుతోంది. మంచి మంచి కార్యక్రమాలు చేసుకున్నాం. కాబట్టి ~~మంచిచెడ్డలను ఆలోచించి ఓట్లు వేయాలి తప్ప~~ ఆగమాగం వేయొద్దు. షిండే అద్భుతమైన మంచి మనిషి, ప్రేమగా ఉండే మనిషి. తన వద్దకు ఎప్పుడొచ్చినా.. వ్యక్తిగతమైన పని అడగలేదు. మాది వెనుకబడ్డ ప్రాంతం అని ప్రాజెక్టుల, నీళ్లు అడిగారు

అని కేసీఆర్ గుర్తు చేశారు. మరో గొప్ప వ్యక్తి బీబీ పాటిల్ ఎంపీ ఉన్నారని కేసీఆర్ తెలిపారు. పాటిల్ కంటే ముందు చాలా మంది ఎంపీలు అయ్యారు. ఎవ్వడు ఏ పని చేయలేదు. పాటిల్ ఆధ్వర్యంలో హైవే రోడ్లు వచ్చాయి. ఇంకా వారు కృషి చేస్తున్నారు. ప్రజల రుణం తీర్చుకునేందుకు శ్రద్ధతో పని చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు అయితే రోడ్లు లేక డ్రోన్ ద్వారా మందులు అందించిన పరిస్థితులను చూశాం.. ఇప్పుడు చాలా వరకు బాధలు తీరాయి. జుక్కల్‌లో మంచి కార్యక్రమాలు జరిగాయి. మీరంతా త్రివేణి సంగమం లాంటి ప్రాంతంలో ఉన్నారు. మీలో చాలా ఎక్కువ మంది పాండురంగ భక్తులు ఉన్నారని కేసీఆర్ తెలిపారు.

చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెదవలు సిద్దిపేట జిల్లా దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని లక్షకుపైగా ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాకు కొంచెం మనసు బాగా లేదు. కారణం ఏంటంటే మనం ప్రజల కోసం పని చేసుకుంటూ వెళ్తున్నాం. సమస్యలపై యుద్ధం చేస్తున్నాం. శత్రువులను సైతం ఇబ్బందిపెట్టలేదు. శ్రీనివాస్‌రెడ్డి ఎలా అయితే అజాతశత్రువుగా బాన్సువాడలో ఉంటరో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా రాష్ట్రంలో అలాగే ఉన్నాం. దురదృష్టం ఏంటంటే.. చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చాతగాని వెదవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారు.

# కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాల దాడి

(మొదటి పేజి (తరువాయి)

ప్రెసిడెంట్‌గా నియమించినప్పుడే.. ఇలాంటి ఘటనలు ఊహించొచ్చు. ప్రజాస్వామ్యంలో హింస, దాడులకు తావు లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ఈసీ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రభాకర్ రెడ్డిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయనను సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. అప్పటికే యశోద ఆస్పత్రికి చేరుకున్న మంత్రి హరీశ్‌రావు ప్రభాకర్ రెడ్డిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మంత్రి ఆదేశించారు

. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గర్హనీయమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని మంత్రి ఖండించారు. ఓడిపోతున్నా మనే అక్కసుతో దాడులకు ప్రతిపక్షాలు దాడులకు తెగబడుతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటులేదని, ప్రజాతీర్పే అంతిమం అన్నారు.

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ జన రంజక పాలనతో రాబోయే ఎన్నికల్లో వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం అత్యంత తీవ్ర ఘటన అంటూ మండిపడ్డారు. నీచ రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాల వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.

# తెలంగాణకు పట్టిన చీడపీడ వదలాలి

హైదరాబాద్,అక్టోబర్30 శాసనసభ ఎన్నికల్లో విజయ పతాకం ఎగురవేసేందుకు ప్రధాన పార్టీలన్నీ ప్రచార జోరు ప్రదర్శిస్తున్నాయి. ఎన్నికల వ్యవధి సరిగా నెల రోజులు ఉండేసరికి..చేరికలను ఆహ్వానిస్తూ మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక మెట్టు ఎక్కువనే చెప్పవచ్చు. నిన్నటి వరకు వామపక్షాలతో.. తాజాగా టీజేఎస్ పార్టీతో పొత్తులు పర్వాన్ని సాగిస్తోంది. అందినకాడికి సమన్వయం చేసుకుంటూ.. ముందుకు సాగుతోంది. ఎన్నికల బరిలో అభ్యర్థుల ప్రకటనలో ఒక మెట్టు తక్కువగా ఉన్న కాంగ్రెస్.. అభ్యర్థుల చేరికలు, పార్టీ పొత్తుల విషయంలో మాత్రం దూకుడుగా ఉందనే చెప్పవచ్చు. ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ ఇతర పార్టీలతో మంతనాలు జరుపుతూ.. అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు అన్ని పార్టీల మద్దతు కూడబెడుతు ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాంతో.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి మద్దతు తెలపాలని కోదండరాంను రేవంత్‌రెడ్డి కోరారు. పొత్తులు, సీట్ల సర్దుబాటుపై ఇరువురు చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకు ఇరుపార్టీలు అంగీకరానికి వచ్చాయి. త్వరలోనే ఇరు పార్టీలు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ముందుకెళ్తాయి. ఈ భేటీ సీట్లు, ఓట్ల కంటే గొప్ప లక్ష్యం కోసం కలిసి పనిచేస్తాయి. తెలంగాణ ఆత్మగౌరవం కోసం కలిసి నడుస్తామని అదేవిధంగా ప్రజాస్వామ్యంలో పార్టీలు పది మందితో కలసి పనిచేస్తాయన్నారు. ప్రజల సహకారంతో పార్టీలు ముందుకు వెళ్తాయని వివరించారు

## పోచారం 'లక్ష్మీపుత్రుడు..

బాన్సువాడ,అక్టోబర్30: తెలంగాణ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీపుత్రుడు అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొనియాడారు. ఆయన లక్ష్మీపుత్రుడు కాబట్టే.. బాన్సువాడ.. బంగారు వాడలా తయారైందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఎక్కడ అడుగుపెట్టినా లక్ష్మీ తాండవించేది.. ఏ పని మొదలుపెట్టినా బ్రహ్మాండంగా శుభప్రదం అయ్యేది అని కేసీఆర్ గుర్తు చేశారు. రైతుబంధు, ఎరువులు తేవడం, ఢిల్లీలో వారం వారం రోజులు కూర్చొని కొట్లాడి రాష్ట్రానికి ఎరువులు తెచ్చేవారు. అందుకే ఆయనకు లక్ష్మీపుత్రుడు అని పేరు పెట్టుకున్నా.. ఆయన నిజంగానే లక్ష్మీపుత్రడు కాబట్టి.. ఇవాళ బాన్సువాడ గడ్డ మీద నుంచి గర్వంగా చెబుతున్నా.. బాన్సువాడ కాదు బంగారు వాడలా తయారైంది అని కేసీఆర్ తెలిపారు. ఈ సభను చూస్తుంటే పోచారం శ్రీనివాస్ రెడ్డి లక్ష మెజార్టీతో గెలుస్తారనే విశ్వాసం ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. పోచారం పెద్ద హోదాలో ఉంటారని హామీ ఇస్తున్నా. అది గ్యారెంటీ కాబట్టి.. మీరు గెలిపిస్తరు గ్యారెంటీ.. పెద్ద హోదా వస్తది అది కూడా గ్యారెంటీ. ఆ తర్వాత బాన్సువాడకు అన్ని పనులు జరిగిపోతాయి ఇబ్బంది లేదు. తెలంగాణకు కులం, మతం లేదు. అందరం కలిసి బతికే ప్రాంతం అని కేసీఆర్ అన్నారు.మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఉన్నత స్థానంలో ఉండి శ్రీనివాస్‌రెడ్డి మీకు సేవ చేసే భాగ్యం వస్తుందని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'కడుపు, నోరుకట్టుకొని 24 ఏళ్ల కిందట ఉద్యమాన్ని ప్రారంభించి.. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. ఏ గతి అయిన నిజాంసాగర్‌ను ఎలా చేసుకున్నాం ? సమైక్య పాలకులు నిజాంసాగర్‌ను సర్వనాశనం చేశారు.

# రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదు

హైదరాబాద్,అక్టోబర్30: అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు బావుటా ఎగురవేసేందుకు ఏ పార్టీకి ఆ పార్టీ ధీటుగా సంసిద్ధమౌతోంది. అధికారమే పరమావధిగా ఎన్నికల సవ ంరంలో ఎత్తులకు పైఎత్తులు వేస్తూ పావులు కదుపుతోంది. బీజేపీ ఇంకా పూర్తిస్థాయిలో అభ్యర్థుల ప్రకటన చేయక పోయినా.. ప్రచారాన్ని మాత్రం ఉధృతం చేసింది. తాజాగా అధికార పార్టీ మంత్రి కేటీఆర్ చేసిన వాగ్దానాలను తిప్పికొడుతూ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కుంభకోణంపై మంత్రి కేటీఆర్?కు కిషన్ రెడ్డి చురకలాంటించారు. టీఎస్?పీఎస్?సీ కుంభకోణంపై దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగి నట్లుందన్నారు. ఎన్నికల తర్వాత డిసెంబర్ మూడో తేదీ ముఖ్యమంత్రి అయినట్లు కేటీఆర్ పగటి కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. కుంభకోణం జరిగినప్పుడు టీఎస్?పీఎస్?సీ ప్రక్షాళన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ప్రక్షాళన చేస్తామనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కుంభకోణం జరిగినప్పుడు నాకేం సంబంధమని వితండవాదం

చేసిన కేటీఆర్ ఇప్పుడెలా ప్రక్షాళన చేస్తారని నిలదీశారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో కావడంతో కొత్త రాగం అందుకున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఓడిపోవడం ఖాయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుం బం ప్రగతి భవన్ వదిలి ఫాంహౌస్?కు పరిమితం కావటం ఖాయమని అన్నారు. కేసీఆర్?కు యువతపై నిజంగా ప్రేమ ఉంటే ఉద్యోగాలను భర్తీ చేసేవారని.. కేసీఆర్ సర్కార్ కారణంగానే 30లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆక్షేపించారు. నిరుద్యోగుల పాలిట బీఆర్ఎస్ ప్రభుత్వం,

టీఎస్‌పీఎస్సీ యమపాశంలా తయారైందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే క్యాలెండర్ ప్రకటించి.. ఆ ప్రకారం భర్తీ ప్రక్రియ నిర్వహిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కేటీఆర్ ఇప్పుడు అంటున్నారు.

ఇన్నాళ్లు అధికారంలో ఉండి ఎందుకు ప్రక్షాళన చేయలేదు. పేపర్లు లీక్ అయిన వెంటనే.. టీఎస్‌పీఎస్సీని ఎందుకు రద్దు చేయలేదు. నెలక్రితం వరకు టీఎస్‌పీఎస్సీతో మాకేం సంబంధం లేదన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

(మొదటి పేజి (తరువాయి)

సూచించారు. విద్యార్థుల వివరాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులు నవంబరు 10వ తేదీలోపు పంపాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2023-2024 విద్యాసంవత్సరానికి వచ్చ ఏడాది మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, ఇర్రెగ్యులర్ విద్యార్థులు నవంబరు 14వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని ఇంటర్ బోర్డు తెలిపింది. ఈ మేరకు ఇంటర్‌బోర్డు కమిషనర్ నవీన్‌మిత్తల్ షెడ్యూల్ విడుదల చేశారు. కాలేజీల పిన్సిపాళ్ల ద్వారా ఫీజు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. రూ.100 ఆలస్య రుసుంతో నవంబరు 16 %--% 23వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. రూ.500ల ఆలస్య రుసుముతో నవంబరు 25 %--% డిసెంబరు 4 వరకు, రూ.1000 ఆలస్య రుసుముతో డిసెంబరు 6 %--% 13 వరకు, రూ.2 వేల ఆలస్య రుసుంతో డిసెంబరు 15 %--% 20వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ)కి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,76,527 దరఖాస్తులు అందినట్లు విద్యాశాఖ వెల్లడించింది. దరఖాస్తు గడువు శనివారం అర్ధరాత్రితో ముగియగా ఈ సందర్భంగా ఆయన వెల్లడించింది. స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ), పీఈటీ, భాషా పండితులు వంటి మొత్తం 43 విభాగాల్లో 5,089 కొలువుల భర్తీకి విద్యాశాఖ దరఖాస్తులు స్వీకరించింది. వీటిల్లో ఎస్‌జీటీ తెలుగు పోస్టుల కోసం దాదాపు 60,190 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన రాత పరీక్షలు వచ్చే ఫిబ్రవరిలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని విద్యాశాఖ యోచిస్తోంది.

## చంద్రబాబుపై సీఐడీ మరో కేసు నమోదు

విజయవాడ: చంద్రబాబుపై సీఐడీ మరో కేసు నమోదు చేసింది. గత ప్రభుత్వంలో మద్యం కంపెనీలకు అక్రమంగా అనుమతులు ఇచ్చారన్న అరోపణల నేపథ్యంలో కేసు నమోదైంది. పీసీ (ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్) యాక్ట్ కింద చంద్రబాబుపై కేసు నమోదు చేసిన సీఐడీ అధికారులు.. కేసులో ఏ3గా చంద్రబాబును చేర్చారు
.ఎఫ్ఐఆర్ కాపీ పూర్తి వివరాల కోసం
చంద్రబాబు కేసు నమోదు చేసిన అంశాన్ని ఏసీబీ కోర్టుకు సీఐడీ అధికారులు తెలిపారు. ఏసీబీ కోర్టులో కేసుకు సంబంధించి విచారణ జరపాలని సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్‌ను ఏసీబీ కోర్టు అనుమతించింది.

# 'ఆపరేషన్ తెలంగాణ'..

హైదరాబాద్,అక్టోబర్30 పోలింగ్ చివరి వారం కాంగ్రెస్‌కి కలిసి రానుందా.? ఆ 7 రోజులు కాంగ్రెస్ కీలక నేతలంతా తెలంగాణలో ఉండనున్నారా.? ఆపరేషన్ తెలంగాణ పేరుతో సునీల్ కనుగొలు కొత్త అస్త్రాన్ని వదలనున్నారా.? తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా అధిష్టానం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండటంతో తామే గెలుస్తామనే కాన్ఫిడెన్స్‌లో ఉన్నారు హస్తం నేతలు. మరోవైపు కాంగ్రెస్ జాతీయ స్థాయి అగ్రనేతలు సైతం తెలంగాణలో పాగా వేసేందుకు నేరుగా రంగంలోకి దిగుతున్నారు. ఇప్పటికే అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు తెలంగాణలో పర్యటించడంతో పాటు ఇటీవలే మూడు రోజుల పాటు పార్టీ బలహీనంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పర్యటించి క్యాడర్‌లో కొత్త జోష్ తీసుకొచ్చారు. తెలంగాణకి ఎంత సమయం ఇవ్వడానికైనా తాను సిద్ధమని రాహుల్ ప్రకటించారు. మరోవైపు రాష్ట్ర నేతలు సైతం డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా ఆరు గ్యారెంటీ స్కీమ్స్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత తమకి అనుకూలంగా మారుతుండడంతో ప్రజల్లోకి మరింత బలంగా దూసుకెళ్లేందుకు కాంగ్రెస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు.ఇప్పటికే మొదటి దశ బస్సు యాత్రతో జోష్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు.. 28న రెండవ విడత బస్సు యాత్రకి శ్రీకారం చుట్టారు. ఈ బస్సు యాత్రలో ఇప్పటికే రాహూల్ గాంధీతో పాటు డీకే శివకుమార్ పాల్గొనగా.. ప్రియాంక గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా పాల్గొనబోతున్నట్టు సమాచారం. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ యాత్ర ఉండేలా సునీల్ అండ్ టీం రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.మరోవైపు 5 రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆ 5 రాష్ట్రాలపై కూడా కాంగ్రెస్ ఫోకస్ చేస్తోంది. అన్ని రాష్ట్రాల పోలింగ్ అయిపోయిన వారం తర్వాత తెలంగాణ పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆ వారం రోజులను తెలంగాణ కాంగ్రెస్ వాడుకోవాలని వ్యూహాలను రచిస్తోంది. చివరి వారం రోజుల ఆపరేషన్‌పై అధిష్టానం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. నవంబర్ 23న రాజస్థాన్‌లో ఎన్నికలు ముగియనున్నాయి. 21తో ఆ రాష్ట్రంలో ప్రచారం ముగుస్తుండడంతో 22 నుంచి ఏఐసీసీ పెద్దలంతా తెలంగాణలోనే ఉండనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ, ఖర్గేలతో పాటు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, మాజీ కేంద్ర మంత్రులు మొత్తం తెలంగాణలోనే మకాం వేసేలా అధిష్టానం రూట్‌మ్యాప్ చేస్తోంది. కీలక నేతలందరితో చివరి వారం రోజులు అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా సునీల్ అండ్ టీం ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వారం రోజులు కాంగ్రెస్ అగ్రనేతలు తెలంగాణాలోనే ఉండడం తమ విజయానికి ఉపయోగపడుతుందని హస్తం నేతలు భావిస్తున్నారు. అభ్యర్థుల ప్రకటన అలస్యంతో ప్రచారంలో వెనకబడ్డ కాంగ్రెస్ చివరి వారం రోజుల పాటు దాన్ని అధిగమిస్తుందనే ఆలోచనలో హస్తం నేతలు ఉన్నారు. ఇక ఈ ఆపరేషన్ తెలంగాణ ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి.

# ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం

(మొదటి పేజి (తరువాయి)

సిద్దిపేట,అక్టోబర్30 బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఆయన కడుపులో కత్తితో ఓ దుండగుడు కత్తితో పొడిచాడు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన ప్రభాకర్‌రెడ్డిని గజ్వేల్‌లోని ఆస్పత్రికి తరలించారు. ప్రచారం చేస్తూ సూరంపల్లిలో పాస్టర్ కుటుంబాన్ని ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. పరామర్శించిన తర్వాత వారి ఇంటి నుంచి బయటకు వస్తున్న ప్రభాకర్ రెడ్డితో ఓ వ్యక్తి కరచాలనం చేసేందుకు వచ్చినట్లుగా చేయి చాపుతూ వచ్చి అకస్మాత్తుగా .. కడుపులో కత్తితో పొడిచాడు. వెంటనే ఆయన పక్కనున్న బీఆర్ఎస్ కార్యకర్తలు సదరు వ్యక్తిని పారిపోకుండా పట్టుకున్నారు.

మరికొందరు వెంటనే ప్రభాకర్ రెడ్డిని ఆస్పత్రికి తరలించారు. మొదటగా గజ్వేల్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి.. అంబులెన్సులో ప్రభాకర్ రెడ్డిని సికింద్రాబాద్ యశోదకు తరలిస్తున్నారు. కత్తితో దాడి చేసిన వ్యక్తిని రాజుగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి ఎంపీపై ఎందుకు దాడి చేశాడో తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నారాయణఖేడ్ సభకు వెళ్తుండగా మంత్రి హరీశ్ రావు కు ఈ సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఆయన నారాయణఖేడ్‌కు వెళ్లకుండానే వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి వెళ్లారు. ఎంపీ ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

# స్వరాష్ట్రంలో సిరులు కురిపిస్తున్న సింగరేణి

## అభివృద్ధి పరుగులు పెడుతున్న కొత్తగూడెం

కొత్తగూడెం, అక్టోబర్30 సింగరేణి సిగలో విరజిమ్మిన సెగలు తెలంగాణ ఉద్యమ వేడిని పెంచాయి. తొడలు విరిచి గనులు తొలిచే కార్మికులంతా ముక్తకంఠంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ఎలుగెత్తి చాటారు. తెలంగాణ ఏర్పాటయ్యాక బొగ్గుబాయిలో యేటా సంబురాలే. యేటికేడూ రెట్టించిన బోనసులే! కొత్తగూడెం పరిధిలోని సింగరేణితోపాటు నియోజకవర్గంలోని పల్లెలన్నీ అభివృద్ధితోపాటు సంక్షేమాన్నీ బోనస్‌గా అందుకుంటున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గం 1978లో ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా 2014లో టీఆర్ఎస్ గులాబీ జెండా ఎగిరింది. కొత్తగూడెం నియోజకవర్గ టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జలగం వెంకటరావు విజయఢంకా మోగించి చరిత్రను తిరగరాశారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు, అప్పటి టీఆర్ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై విజయం సాధించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధిని చూసి వనమా వెంకటేశ్వరరావు టీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాలుగేండ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం కొత్త కలెక్టరేట్ భవనాన్ని నిర్మించింది. ముర్రేడు వాగు రిటెయినింగ్ వాల్‌కు రూ.36 కోట్ల నిధులు మంజూరు చేయించారు. పాల్వంచ దవాఖానను 50 నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. రూ. 3 వేల కోట్లతో రహదారులు, డ్రెయిన్‌లు, చెక్‌డ్యాంలు, సెంట్రల్ లైటింగ్, మున్సిపాలిటీల్లో డివైడర్లు నిర్మిం చారు. కొత్త గ్రామపంచాయతీలకు భవనాలతో పాటు మున్సిపల్ పరిధిలో పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 55 మంది రైతులు మృతి చెందగా వారి కుటుంబాలకు రూ. 25.25 కోట్ల పరిహారాన్ని అందజేశారు. రైతువేదికలు, పల్లెప్రకృతి వనాలు, కొత్త జీపీ భవనాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పంట కల్లాలను అందుబాటులోకి తెచ్చారు. కొత్త మండలాలకు కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు



చేశారు. చరిత్రలో నిలిచి పోయేలా 55 వేల మంది పోడు రైతులకు పట్టాలు ఇచ్చారు. పభుత్వం జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు నర్సింగ్ కాలేజీని మంజూరు చేసింది. కొత్త గూడెం ఏరియా దవాఖానను జిల్లా ఆసుపత్రిగా మార్చింది. రామవరంలో వందపడకలతో మాతాశిశు ఆరోగ్య కేంద్రా న్ని ఏర్పాటు చేసింది. కొత్తగూడెంలో డయాలసిస్ కేంద్రాన్ని నెలకొ ల్పడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఊరటని స్తున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వనమా వెంకటేశ్వరరావు విస్తృతంగా ప్రచారం చేస్తు న్నారు. మూడు మండలాలజడ్పీటీసీలు, నాలుగు మండలాల ఎంపీపీలు, సర్పంచ్‌లు, జడ్పీ చైర్మన్ కూడా బీఆర్ఎస్ వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్ తోపాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎ స్‌లో చేరుతున్నారు. దీంతో బీఆర్ఎస్ గ్రాఫ్ భారీ గా పెరిగిపోయింది. నల్లనేలపై మం మారు గులాబీ జెండా రెపరెపలాడనున్నది.

## రైలు ప్రమాదంలో ఇద్దరు లోకోపైలట్లు, గార్డు మృతి

విజయనగరం,అక్టోబర్ 30 విజయనగరం జిల్లా కంటకాపల్లి రైలు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతున్నది. ఇప్పటి వరకు 15 మంది మరణించగా, మరో 100 మందికిపైగా గాయపడ్డారు. సహాయక బృందాలు 13 మృతదేహాలను వెలికితీశాయి. వారిలో విశాఖ-రాయగడ ప్యాసింజర్‌లోని ఇద్దరు లోకో పైలట్లు , పలాస ప్యాసింజర్ గార్డు ఎంఎస్ రావు కూడా ఉన్నారు. మృ తదేహాలను విజయనగరం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యల్లో దక్షిణ మధ్య రైల్వే, వాల్తేరు, తూర్పుకోస్తా రైల్వే, ఇతర విభాగాల సిబ్బంది వెయ్యి మందికిపైగా పాల్గొంటున్నారు. దెబ్బతిన్న ట్రాక్‌ను యుద్ధప్రాతిప దికన పునరుద్ధరిస్తున్నారు. ప్రమాదానికి గురైన బోగీలను ట్రాక్‌పై నుంచి తొలగించి అక్కడి నుంచి తరలిస్తున్నారు. ప్రమాద ఘటనపై అన్ని విభాగాల అధికారులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు, ప్రమాదం నేప థ్యంలో సోమవారం పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. వాటిలో రత్నాచల్, సింహాద్రి, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-పూరీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి.

## హైదరాబాద్‌లో ఆకశానికి ఉల్లి ధరలు



హైదరాబాద్, అక్టోబర్ 30ః ఉల్లి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. నెల క్రితం వరకు రూ.100కు 6 కేజీల వరకు దొరికిన ఉల్లి, ఇప్పుడు వందకు కేజీన్నరకు పడిపోయింది. హైదరాబాద్ మార్కెట్లలో కిలో రూ.60-రూ.70కి విక్రయిస్తున్నారు. దీపావళి పండగ సీజన్ కావడం తో ముమ్మందు ఈ ధరలు మరింత పెరగవచ్చనే అంచనాలు ఉన్నాయి. 15 రోజులుగా, నిల్వ ఉం చిన ఉల్లిపాయల రాకపోకలు దాదాపు 40? తగ్గాయని అంటున్నారు. నవంబరు రెండో వారంలో స్థా నికంగా ఖరీఫ్ పంట అందుబాటులోకి రానుండటంతో ధరలు తగ్గే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గెలుపు ఖాయం



మహబూబ్‌నగర్,అక్టోబర్30:గత 10 ఏళ్లలో మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఈ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. ఆదివారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎర్ర శేఖర్..సోమవారం మహబూబ్‌నగర్‌లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 'మారుతున్న మహబూబ్‌నగర్ ముఖచిత్రం' పేరిట నియోజకవర్గ అభివృద్ధిపై రచించిన పుస్తకాన్ని మంత్రి శేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..అభివృద్ధికి చిరునామా ఆయన మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరోసారి ఘన విజయం సాధించేందుకు, అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందుకు తామంతా కృషి చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని స్పష్టం చేశారు. కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటెయ్యాలన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పెరుగుతున్న మద్దతు



వరంగల్,అక్టోబర్30 మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువలా కొనసాగుతున్నది. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలకు మంత్రికి మద్దతు పలుకుతున్నారు. తాజాగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం పర్వతగిరి మండలానికి చెందిన పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. సోమవారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందజేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈడి విచారణకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్

న్యూఢిల్లీ,అక్టోబర్3: రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్ ఈడీ విచారణకు హాజరయ్యారు. విదేశీ మారక ద్రవ్య చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలకు సంబంధించి వైభవ్‌కు ఈ నెల 26న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. రాజస్థాన్‌కు

చెందిన హాస్పిటాలిటీ గ్రూప్ ట్రైటన్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వర్ధన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థలు 2007-2008 సంవత్సరంలో మారిషెస్ నుంచి అక్రమంగా పెట్టుబడులు వచ్చాయన్న ఆరోపణలపై వైభవ్‌కు ఈడీ తాఖీదులిచ్చింది.

## సర్వేలన్నీ బిఆర్ఎస్ వైపే

### రాజ్‌నీతి సర్వేలో బిఆర్ఎస్‌కే అనుకూలం

### 77 స్థానాలు వస్తాయని సర్వేలో వెల్లడి




హైదరాబాద్,అక్టోబర్30 తెలంగాణలో బీఆర్ఎస్ జైత్రయాత్ర కొనసాగుతుందని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల్లో గులాబీ పార్టీ హ్యాట్రిక్ పక్కా అని వెల్లడిస్తున్నాయి. సీఎం కేసీఆర్ నాయకత్వానికే ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొంటున్నాయి. కేసీఆరే పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారని ఇప్పటికే ఇండియా టీవీ, మిషన్ చాణక్య, ఎన్‌పీఐ, ఈఎన్ టీవీ వంటి సర్వేలు తేల్చిచెప్పాయి. తాజాగా రాజ్‌నీతి సర్వేలో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని తేలింది. బీఆర్ఎస్ పార్టీకి 77 సీట్లు వస్తాయని సర్వేలో వెల్లడైంది. ఉచితాలంటూ ఊదరగొడుతున్న కాంగ్రెస్ 29 సీట్లకే పరిమితం కానుంది. ఇక బీజేపీ 6 స్థానాలతో మరోసారి సింగిల్ డిజిట్‌కే పరిమితం కానుంది. బీఎస్పీ అసలు ఖాతాయే తెరిచే అవకాశం లేదని తేలింది. అక్టోబర్ 28 వరకు ప్రజాభిప్రాయాన్ని సేకరించిన రాజ్‌నీతి.. సర్వే ఫలితాలను సోమవారం ఉదయం విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ఏడు స్థానాలు మినహా రాష్ట్రంలోని 112 నియోజకవర్గాల్లో ఈ సర్వేని నిర్వహించింది. ఓట్ల శాతం పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 43.35 శాతం ఓట్లు పోలవుతాయని అందులో వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో కారు పార్టీకి 50 శాతం ఓట్లు రానుండగా, పట్టణ ప్రాంతాల్లో 42 శాతం ఓట్లు వస్తాయని తేలిపింది. ఇక వయస్సుల వారీగా చూస్తే.. 30 ఏండ్ల లోపు వయస్సు ఉన్న ఓటర్లలో 38 శాతం మంది బీఆర్ఎస్‌కు మద్దతు తెలపగా, 31 నుంచి 40 ఏండ్లలోపువారు 40 శాతం, 41-50 ఏండ్ల వయస్కులు 48 శాతం, 51-60 ఏండ్ల వయస్కులు 50 శాతం, 61 ఏండ్లు పైబడినవారు 51 శాతం మంది తాము కేసీఆర్‌కే జై కొడతామని స్పష్టం చేశారు.

## ప్రజలకు కావల్సిన చేస్తే వారి గుండెల్లో నిలుస్తారు

### మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి,అక్టోబర్30:ప్రజలకు ఏం కావాలో గ్రహించి అభివృద్ధి పనులు చేసుకుంటూ పోతె ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, వనపర్తి పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టానని, దేశంలో వ్యవసాయిక జిల్లాగా వనపర్తిని అగ్రస్థానంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. సోమవారం బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది యువకులు, మహిళలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూసిద్ధం చేసుకుని పనులు చేయడం వల్లనే అభివృద్ధి మీ ముందర కనిపిస్తుందని, మాటలు చెప్పడం రాదు.

## రోజుకు 9వేల అడుగులు నడిస్తే దీర్ఘాయుష్షు



న్యూఢిల్లీ, అక్టోబర్ 30 మన నడక తీరు మన ఆయుష్షుపై ప్రభావం చూపుతుందని తా జా అధ్యయనం వెల్లడించింది. రోజు నడిచే అడుగులతోపాటు, ఎంత వేగంగా నడుస్తున్నారనేది కూ డా ముఖ్యమేనని తెలిపింది. రోజుకు కనీసం 2,500 అడుగులు వేసేవారికి మరణించే ముప్పు ఎని మిది శాతం తగ్గుతుందని పేర్కొన్నది. అధ్యయనం ప్రకారం.. గుండెపోటు నుంచి తప్పించు కోవా లంటే రోజుకు కనీసం 2,700 అడుగులు వేయాలి. ప్రాణాంతక గుండెజబ్బుల ముప్పు తగ్గాలంటే రోజుకు 7వేల అడుగులు నడవాలి. రోజుకు 9 వేల అడుగులు వేస్తే, మరణ ముప్పు 60 శాతం తగ్గుతుంది.

## ప్రపంచంలో తొలి ప్యాసింజర్ ఎయిర్ ట్యాక్సీ



బీజింగ్, అక్టోబర్ 30 ప్రపంచంలోనే మొదటి ప్యాసింజర్ ఎయిర్ ట్యాక్సీకి చైనా ప్రభు త్వం ఆమోదం తెలిపింది. ఇద్దరు ప్రయాణికుల సామర్థ్యం గల ఈ ఎయిర్ ట్యాక్సీ చైనా ప్రభుత్వం నుంచి భద్రతా ప్రమాణాల ధ్రువీకరణ పత్రాన్ని పొందింది. ఎహంగ్ అనే చైనా కంపెనీ ఈ ఎయిర్ ట్యాక్సీని తయారు చేసింది. త్వరలోనే ఎయిర్ ట్యాక్సీ సేవలను ప్రారంభించేందుకు ప్రయత్నిస్తు న్నట్టు ఆ కంపెనీ తెలిపింది. కంపెనీ సీఈవో హుయాజీ హు మాట్లాడుతూ రానున్న అయిదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఎయిర్ ట్యాక్సీలు అనేక నగరాల్లో కనిపించనున్నాయని చెప్పారు. తమ కంపెనీకి ఇప్పటికే 1200 ఆర్డర్లు వచ్చాయని తెలిపారు.

## ఏపీలో సంక్షేమం పై ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు..!!

ఏపీలో అమలు చేస్తున్న సంక్షేమం పై రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏపీలోని పరిస్థితుల పై ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రశాంత్ కిషోర్ సంక్షేమ కార్యక్రమాలు ఉండాల్సిందే అని స్పష్టం చేసారు.అదే సమయంలో సంపద సృష్టించి అందులో నుంచి కొంత పంపిణీ చేయాలన్నారు. సమాజంలో సంపద పెరిగే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని సూచించారు.


## ఐదేళ్లుగా యువకుడి కడుపులో కత్తి



అహ్మదాబాద్, అక్టోబర్ 30వైద్యుడి నిర్లక్ష్యం తో అయిదేళ్లుగా ఓ యువకుడి కడుపులో కత్తి ఉండిపోయింది. ఈ కారణంగా కడుపునొప్పితో ఆసుపత్రులు తిరుగుతూ నరకం అనభవించాడు. గుజరాత్‌లో భరూచ్ జిల్లా అంకాలేశ్వర్‌కు చెందిన అతుల్ గిరీ అనే యువకుడు ఐదేళ్ల క్రితం కత్తిపో ట్లకు గురయ్యాడు. స్థానిక భరూచ్ సివిల్ ఆసుపత్రిలో వైద్యుడు బాధితుడిని సరిగ్గా పరీక్షించకుండా నే ట్యాబెట్లు ఇచ్చి ఇంటికి పంపించాడు. క్రమంగా అతుల్‌కు కడుపునొప్పి ప్రారంభమైంది. దీంతో త రచూ ఆసుపత్రుల చుట్టూ తిరిగేవాడు. అయిదేళ్ల తరువాత ఇటీవల అతను ప్రమాదానికి గురయ్యా డు. దీంతో అతడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ తాను అయిదేళ్లుగా కడుపు నొప్పి తో బాధపడుతున్నట్లు అతుల్ వైద్యులకు తెలిపాడు. దీంతో వారు అతనికి ఎక్స్-రే తీసి కడుపులో కత్తిని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. శస్త్ర చికిత్స నిర్వహించి కత్తిని బయటకు తీస్తామని వైద్యు లు తెలిపారు.

## హంతకులని బతకనీయం

### - రష్యా విమానాశ్రయంలో మూకుమ్మడి హత్యాయత్నం



ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేటితో 24వ రోజుకు చేం కుంది. ఈ క్రమంలో ప్రపంచంలోని అనేక దేశాలలో హమాస్‌కు మద్దతుగా నిరసనలు జరుగు తున్నాయి. అయితే రష్యాలో జరిగిన ఇటు వంటి నిరసనలు గతంలో ఎన్నడూ చూడలేదు. రష్యాలోని డాగేస్తాన్‌లోని మఖచ్‌కాలా విమానాశ్రయంలో ఒక గుంపు ఇజ్రాయెల్‌పై దాడి చేసి వారిని కొట్టి చంపడానికి ప్రయత్నించింది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ నుంచి విమానం వస్తోందన్న సమాచారం అందిన వెంటనే ఆందోళనకారులు రన్‌వేపై విమానాన్ని చుట్టుముట్టారు. వేలాది మంది ముస్లింలు విమానాశ్రయం గేటును పగులగొట్టి లోపలికి వచ్చారు. అల్లర్లను అరికట్టేందుకు ప్రత్యేక బలగాలను రప్పించాల్సిన పరిస్థితి నెలకొంది.

**'పిల్లలను చంపేవారిని వదిలిపెట్టం'**

గుంపు పాలస్తీనా జెండాలను పట్టుకుని 'పిల్లలను చంపేవారిని విడిచిపెట్టం' అని నినాదాలు చేసింది. విమానంలోని ప్రయాణికుల్లో యూదుల కోసం జనం వెతకడం ప్రారంభించారని చెబుతున్నారు. గుంపు ప్రతి ప్రయాణీకుని పాస్‌పోర్ట్‌ను తనిఖీ చేస్తూనే ఉంది. పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తడంతో విమానాశ్రయాన్ని కూడా కొద్దిసేపు మూసివేయాల్సి వచ్చింది. రష్యాలో హమాస్ సమావేశం జరిగిన మూడు రోజుల తర్వాత ఇజ్రాయెల్‌పై జరిగిన అతిపెద్ద ప్రదర్శన ఇదే. రష్యాలోని డాగేస్తాన్‌లో ముస్లిం జనాభా ఎక్కువ.

**రష్యా రాయబారిని పిలిపించిన ఇజ్రాయెల్**

ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు రష్యాను హెచ్చరిస్తూ ప్రకటన విడుదల చేశారు. యూదు విద్యార్థులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని నెతన్యాహు డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్ రష్యా రాయబారిని పిలిపించి రష్యాలోని ఇజ్రాయెల్ ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. రష్యాలో ఉన్న ఇజ్రాయెల్ రాయబారి క్రెమ్లిన్‌తో టచ్‌లో ఉన్నారు. మాస్కోలో హమాస్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వడంపై కూడా ఇజ్రాయెల్ కఠినంగా వ్యవహరిస్తోంది.

## 'జాతీయ సేవా రత్న" అవార్డు అందుకున్న జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్




జనవాహిణి స్టాఫ్ కరీంనగర్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు చిగురుమామిడి సెప్టెంబర్ 30 :- జాతీయ స్థాయిలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవా రత్న జాతీయ అవార్డ్ ను చిగురుమామిడి జెడ్పీటీసీ సభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ కు ప్రదానం చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైద్రాబాద్ లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమములో బహుజన సాహిత్య అకాడెమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన పలువురు వ్యక్తులను ఎంపిక చేసి ఆవార్డులని అందిస్తారు. దేశంలోని 27 రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలు చేసిన దాదాపు 180 మందిని ఎంపిక చేసి వారికి పురస్కారాలను అందజేస్తారు. గత 10 సంవత్సరాల నుండి అక్షర ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, క్రీడ దుస్తుల పంపిణీ, ఉచిత అల్పాహార ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయడమైనది. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, మహిళా దినోత్సవాలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. పలు రకాల సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డును అందజేయనైనది. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## ఏ.ఎల్.పి గని లో 54వ భద్రత పక్షోత్సవాలు



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 26 నుండి నవంబర్ 7 వరకు నిర్వహిస్తున్న 54వ వార్షిక పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల లాంగ్వాల్ గనిని ఏజీఎం శ్రీ డి. లలిత్ కుమార్ కన్వీనర్ గా ఉన్న తనిఖీ బృందం సోమవారం సందర్శించారు.కమిటీ తో పాటు సేఫ్టీ జనరల్ మేనేజర్ కార్పొరేట్ శ్రీ కే .గురవయ్య సందర్శించారు.సేఫ్టీ జనరల్ మేనేజర్ పాటు, కన్వీనర్, తనిఖీ బృందానికి ఏ పి ఏ జిఎం శ్రీ కె. వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.గని ఆవరణలో హెల్మెట్ ధరించుటపై అవగాహన కల్పించటం కోసం ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారా గనిలో ఉత్పత్తి జరుగుతున్న ప్రదేశాలను మరియు ఇతర విషయాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కన్వీనర్ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్వాల్ గని సింగరేణి సంస్థలో ఉన్న భూగర్భ గనుల్లోకెల్లా అత్యుత్తమ సాంకేతికత కలిగిన గని అని, అందరూ కూడా భద్రతతో విధులు నిర్వహించాలని, ముఖ్యంగా భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ గా ఉండకూడదని భద్రతతో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని, అందరము కలిసికట్టుగా పనిచేసి సింగరేణి సంస్థను జీరో ఆక్సిడెంట్ గా నిలపాలని అన్నారు. అనంతరం 53వ భద్రతా వార్షిక పక్షోత్సవాల్లో సాధించిన బహుమతులను అందజేసి అభినందించారు. ఈ వార్షిక భద్రత పక్షోత్సవలను పురస్కరించుకొని నిర్వహించిన ట్రేడ్ టెస్టులలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. భద్రత అవగాహన కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం భూగర్భ గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏజీఎం మార్కెటింగ్ బి శ్రీనివాసరావు, ఎస్ ఈ ఎం. రామకృష్ణ, డిజిఎం సర్వే ఎస్. సదానందం, జె ఎస్ ఓ అబ్దుల్ నబీ, అడిషనల్ మేనేజర్ కె. అమర్నాథ్ రెడ్డి, ఎస్ ఓ ఎం బి. కృష్ణ ప్రసాద్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వై శ్రీనివాస్, బి. సురేష్, జి. పృద్వి లతోపాటు అధికారులు ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్ట్ అధికారి కే నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి రఘురాం, ఎస్ ఓ ఎం లు కే జనార్దన్, ఎం తిరుపతి లతోపాటు సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పైలట్ రోహిత్ రెడ్డి కి మరొక్క అవకాశం ఇవ్వండి

### ఇంటింటి ప్రచారంలో జడ్పిటీసీ ప్రమోదిని దేవి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి అక్టోబర్ 30 :- తాండూర్ ఎమ్మెల్యే గా తన కుమారుడికి మరో అవకాశం ఇవ్వాలని వికారాబాద్ జడ్పీటిసి ప్రమోదీని దేవి పేర్కొన్నారు. సోమవారం బషీరాబాద్ లో ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గా రోహిత్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయప్రసాద్, గ్రామ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు పటేల్, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, మానిక్ రెడ్డి, రజాక్, నర్సింలు, శ్రవణ్, వడ్డే నగేష్, రియాజ్,తహెర్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ- ఎన్నికల నిర్వహణ సమన్వయంతో నిర్వహించాలి

### కేంద్ర ఎన్నిక ల సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 30 జనవాహిని న్యూస):శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.

సోమవారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టాలని, ఓటరు నమోదు కొరకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, ఓటర్లకు ఎన్నికల కంటే వారం రోజుల ముందే ఓటర్స్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను నియోజకవర్గాలకు కేటాయించాలని, పోలింగ్ రోజున అదనపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ప్రతి పోలింగ్ కేంద్రంలో సౌకర్యాల కల్పన పై సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలసి ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ, అక్టోబర్ 10 నాటికి ఫామ్ -6, ఫామ్ -8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేయలన్స్, వీడియో పరిశీలన, అకౌంటింగ్, ఖర్చుల పరిశీలన బృందాలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. చెక్ పోస్టులు ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. మద్యం దుకాణాలు, ప్రింటింగ్ ప్రెస్ లలో జరుగుతున్న అమ్మకాలను అనునిత్యం పరిశీలిస్తూ ఉండాలని, గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించకుండ చూడాలన్నారు. లోకల్ టీవీలలో అనుమతులు లేకుండా ప్రకటనలు ఇవ్వకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. నామినేషన్ల రోజు ఇబ్బందులు తలెత్తకుండా రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల అంశాలపై నోడల్ అధికారులు అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులందరు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, విజయ కుమారి, శ్రీనివాసరావు, లింగ్యా నాయక్ లతో పాటు నోడల్ అధికారులు, తహసీల్దారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పిన మున్సిపల్ చైర్ పర్సన్ రాజీనామా చేయాలి

### పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తే సరి పోతుందా...

### మహిళా కౌన్సిలర్ల మండి పాటు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 30 జనవాసిని న్యూస్): తామంతా ఓట్లేస్తే ఆమె చైర్ పర్సన్ అయింది.. ఒప్పందం ప్రకారం పదవి వదులుకోక కొనసాగింది. నాలుగేళ్ల పదవి కాలం దగ్గర పడుతుంది. అవిశ్వాసం పెడితే పదవి పోతుంద ని భయంతో ఎమ్మెల్యే పై బురద చల్లి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ముఖం చాటేసింది. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం కాదు పదవికి రాజీనామా చేయాలని అధికారం బి ఆర్ ఎస్ పార్టీ మహిళా కౌన్సిలర్లు మండిపడ్డారు. వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ దంపతులు బి ఆర్ ఎస్ పార్టీ రాజీనామా చేయడం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై బురద చల్లడం కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల అధికారం పార్టీ కౌన్సిలర్లు మండిపడ్డారు ఈ విషయమై వికారాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ లంక పుష్పలత రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో తామంతా గెలుపొందామని అధిష్టాన వర్గం సూచన మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి విషయమై ఒప్పందం కుదిరినట్లు తెలియజేశారు ఐదేళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ పదవీకాలంలో రెండున్నర ఏళ్ల పాటు ఇద్దరం పదవిలో కొనసాగే ఒప్పందం కుదిరిందని తెలియజేశారు అయితే రెండున్నర ఏళ్ల పదవి కాలం పూర్తి కావడంతో స్వచ్ఛందంగా పదవి వదులుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సూచించడంతో అధికార పార్టీ కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యేతో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ వైరం పెట్టుకుందని అన్నారు పదవి విషయంలో మాట తప్పిన మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ కి మాట్లాడే అర్హత లేదని అన్నారు దాదాపు నాలుగున్నర సంవత్సరాలు పదవీకాలం ముగుస్తున్నందున అధికార పార్టీ కౌన్సిలర్లు ఎక్కడ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారని ఉద్దేశంతో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిందని అన్నారు అంతే కాకుండా ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు ఎమ్మెల్యే మహిళా చైర్ పర్సన్ అని చూడకుండా వేధించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని మీడియా ముందు మాట్లాడిందని అన్నారు అసలు చైర్ పర్సన్ పై అట్రాసిటీ కేసు పెట్టలేదని దమ్ముంటే రుజువులు చూపించాలని డిమాండ్ చేశారు తమ దగ్గర రెండున్నర సంవత్సరాల పదవీకాలం ఒప్పంద పత్రం ఉందని రుజువులు చూపిస్తామని అందుకు బాధ్యత వహించాలని అన్నారు మీడియా సమావేశంలో కౌన్సిలర్ అనంతరెడ్డి రాజ్యలక్ష్మి పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఓటు వజ్రాయుధం.. సద్వినియోగం చేసుకోండి

### - మంచి పాలకులను ఎన్నుకోండి

### - జిల్లా స్విప్ నోడల్ అధికారి మల్లేశం




వికారాబాద్ జిల్లా ప్రతిని ధి( అక్టోబర్ 30 జనవాహిని న్యూస్):ఓటు వజ్రాయుధం లాంటిదని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మల్లేశం అన్నారు.స్వీప్ ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, నవంబర్ మాసం 30వ తేదీన జరగబోవు శాసనసభ ఎన్నికలలో ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు పాల్గొని నిజాయితీగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటింగులో మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ ఓటింగ్ లో పాల్గొనేలా చూడాలన్నారు. పోలింగ్ రోజు సెలవు దినమని ఇండ్లకే పరిమితం కాకుండా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.

ప్రపంచ దేశాలలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని, ప్రజల చేత ఎన్నుకొబడే నాయకులు మనల్ని ఐదు సంవత్సరాల పాటు పాలిస్తారని, ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వజ్రాయుధం లాంటి మన ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వడానికి ఈరోజు చివరి అవకాశం ఉన్నందున తప్పనిసరిగా ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని వారు వెంటనే తమ పేరును ఓటరుగా ఆన్ లైన్ ద్వారా తన పేరు నమోదు చేసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కోటాజి కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డిలు పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారుతో కయ్యం... చెయ్యితో చెలిమి...!!

- రూటు మార్చిన మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల
- అదే బాటలో టిడిపి బి ఆర్ ఎస్ నాయకులు
- వికారాబాద్ అసెంబ్లీ స్థానంలో శరవేగంగా
- మారుతున్న రాజకీయ సమీకరణాలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 30 జనవాహిని న్యూస్): సొంత పార్టీలోనే ఉంటూ చైర్మన్ గిరి కోసం తగాదా పడి ఎమ్మెల్యేతో కయ్యానికి కాలు దువ్విన మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ ఎట్టకేకులకు కారు దిగి చెయ్యితో చెలిమి చేశారు. నిన్న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు సోమవారం నాడు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు గత వారం రోజుల క్రితం మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు ఈ మేరకు తమ కొంత వ్యవధి ఇవ్వాలని సమయం తీసుకుని మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు సోమవారం నాడు హైదరాబాదులోని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఇంతకాలం బి ఆర్ ఎస్ పార్టీ తరపున ఆమె వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగారు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్ లంక పుష్పలత రెడ్డి సిట్టింగ్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ మధ్య పదవి ఒప్పందం కుదిరింది రెండున్నర ఏళ్ళు పూర్తికాగానే ఒప్పందం ప్రకారం మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ స్వచ్ఛందంగా పదవిని వదులుకోవాల్సి ఉంది కానీ తాను పదవి వదలడానికి సమీరా అనడంతో అధికార పార్టీ కౌన్సిలర్లు అందరూ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై పెంచి సిట్టింగ్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ ను పదవి దింపే ప్రయత్నం చేశారు దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మధ్య అగాధం పెరిగింది అంతేకాకుండా అధికార పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో చైర్ పర్సన్ కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగడంతో ప్రతిసారి జరిగే సమావేశంలో రచ్చ రచ్చ అయ్యేది. దీంతో అధికార కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ ను దూరం నుంచే ప్రయత్నం చేశారు అప్పటినుంచి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ పార్టీలో తటస్థంగా ఉన్నారు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో మాజీ



మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ ఇంటికి వెళ్లి ఆహ్వానించడంతో ఆమె తన లైన్ క్లియర్ చేసుకున్నారు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి ద, అసెంబ్లీ ఎన్నికల ఏజెంట్ అరుణ్ కుమార్ , కౌన్సిలర్ చందర్ నాయక్ , ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ , టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు సుభాష్ యాదవ్ బిజెపి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ నాయక్ బి ఆర్ఎస్ నాయకులు సారాప్ సాయి ,ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి వర్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

– జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్





కామారెడ్డి అక్టోబర్ 30 జనవాహిణి :- ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కామారెడ్డి నియోజకవర్గం పి.ఓ, ఏ.పి.ఓ, పోలింగ్ సిబ్బందికి కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ట్రైనింగ్ క్లాస్ లను ఆషామాషీగా తీసుకోకుండా సీరియస్ గా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యత పై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పి.ఓ బుక్ ను పొందుపర్చిన నియమావళి ప్రకారం గా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించవలసిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటల లోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఆ తర్వాత 15 నిమిషాల సమయంవేచి చూసి రాని పక్షంలో పి.ఓ నే చేయాలని తెలిపారు. కొందరు పి.ఓ లు శిక్షణ కు రాకుండా అత్యుత్సాహం తో తప్పులు చేస్తారాని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈ.వి.ఎం లు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పి.ఓ లేదన్నారు. పొలిటికల్ ఏజెంట్ మిమ్ములను ప్రశ్నించే అవకాశం ఉంటుంది. దానికి సమాధానం చెప్పాల్సింది పి.ఓ అధికారి దే పూర్తి బాధ్యత. పోలింగ్ డే రోజు మీరే బాస్ ఎవ్వరికీ బాధ్యత ఉండదని, పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారు. ఎన్నికల సమయంలో సస్పెండ్ చేస్తే ప్రభుత్వం కూడా పట్టించుకోదని తెలిపారు. టౌన్ లో పోలింగ్ రోజు ఏజెంట్ కూడా గుర్తుపట్టరు కాబట్టి సమస్య వస్తుంది, అనుమానాలు ఉంటే చెప్పండి. ఎన్నికల పి.ఓ బుక్ పాలోకావాలి. రెండవ ట్రైనింగ్ పెట్టడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఓటరు బూత్ దగ్గర బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మెయిన్ ఓటరు జాబితా ఏ ఎస్ డీ లిస్ట్ కూడా ఉంటుందని దానిని పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే లోనికి రానివ్వాలనినిర్దేశించిన సమయంలో పోలింగ్ ఏజెంట్ ఉండాలి. ఓటరు స్లీప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 12 ఐడి కార్డులు తీసుకొని రావాలి. రిసెప్షన్ సెంటర్ లో టేబుల్ ఎక్కువగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. తొందరగా పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రిసెప్షన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బందికి తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. పోలింగ్ బూత్ వద్ద కనీస ఏర్పాట్లు చేస్తున్నాం. టాయిలెట్, త్రాగు నీరు, లైటింగ్, దోమల నివారణకు ఒడోమస్ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా సిబ్బంది ఇంటికి వెళ్లి తిరిగి మాక్ పోలింగ్ ముందు ఉదయం 5గంటల వరకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సారీ ఎన్నికల కమిషన్ ఎన్నికలలో పాల్గొనే మహిళ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ.వి.ఎం ల బాధ్యత పి.ఓ లదే అన్నారు. పి.ఓ పురుష అధికారి గా నియమిస్తే ఏ.పి.ఓ గా మహిళా అధికారిని పి.ఓ గా మహిళా అధికారిగా నియమిస్తే ఏ.పి.ఓ గా పురుష అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ఏజెంట్ స్థానిక పోలింగ్ స్టేషన్ లో ఉంటే అతనికి ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు వేయాలి. పోలింగ్ బూత్ ఏజెంట్ ఆ నియోజకవర్గంలో ఓటరు అయి ఉండాల్లి అంధులు ఓటు వేసే సందర్భంగా 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు మాత్రమే అర్హులు. సహాయకులుగా వచ్చిన వారికి రైట్ హ్యాండ్ నెక్స్ట్ ఫింగర్ కు సిరా చుక్క వేయాలి. ఈ.వీ.ఎం తీసుకొని ఎక్కడకు వెళ్లకూడదు. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరు గా ఫారం-12డీ ఇవ్వడం జరుగుతుంది. ఆలోచించుకొని రండి. నెక్స్ట్ ట్రైనింగ్ క్లాస్ లో అందజేయడం జరుగుతుంది. ఇంటికి తీసుకుని పోకుండా అక్కడిక్కడే ఓటు వేయాల్సి ఉంటుంది. ఒక్కొక్క ఎలక్షన్ కు నిబంధనలు మారుతున్న నేపథ్యంలో పి.ఓ లు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి అని అన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఆర్.ఓ . శ్రీనివాస్ రెడ్డి, మాస్టర్ శిక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కేసుల అడ్డ... మర్పల్లి గడ్డ

- ఒక సామాజిక వర్గాన్ని వేధించిర్డు
- లోకలోడిని ఎప్పుడు అందుబాటులో ఉంటా.... సేవ చేస్తా ఆశీర్వదించండి
- కర్ణాటక నుంచి వచ్చి లోక ల్లో ను సతాయించిండ్రు మర్చిపోయారా...
- పైరవీలకు స్థానం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం...
- వికారాబాద్ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 30 జనవాహిని న్యూస్): గ్రామీణ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం కల్పించేది పోయి.. ప్రజల మధ్య చిచ్చు పెట్టి అక్రమ కేసుల అడ్డగా.. మర్పల్లి గడ్డను మార్చారని వికారాబాద్ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్ ఆరోపించారు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మరుపల్లి మండలంలోని సిరిపురం వీర్లపల్లి కొత్తలాపూర్ కోట మర్పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మర్పల్లి నుంచి ప్రాతినిధ్యం వహించిన ఒక మంత్రి ఒక సామాజిక వర్గంపై అక్రమ కేసులు పెట్టించి జైలు పాలు చేశారని గుర్తు చేశారు ఆ సామాజిక వర్గం జైలు పాలై తీవ్ర క్షోభ కు గురికావడమే కాకుండా వారి కుటుంబాలు తీవ్ర నరకయాతన అనుభవించాయని అన్నారు తాను



ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఏ ఒక్కరిపై అక్రమ కేసు గుర్తించలేదని అన్నారు అక్రమ కేసు విషయం ప్రస్తావనకు వస్తే ముందుగా మర్పల్లి మండలం గుర్తు చేస్తారని అన్నారు ఎక్కడో కర్ణాటకలో పుట్టి మర్పల్లి మండలంలో ఓటు హక్కు పొంది స్థానికుడనని చెప్పుకొని అధికారం రాగానే స్థానికులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసారని అన్నారు వారే ఇప్పుడు కూటమిగా ఏర్పడి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు వస్తున్నారని అక్రమ కేసులు వేయించేవారికి ఓటు వేస్తారా అని ప్రశ్నించారు అప్పట్లో పై రవి కార్లకు ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలను ఇచ్చేవారని అందులో అనేక సంక్షేమ పథకాలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలుపు పొందిన తర్వాత పైరవీకారులకు ప్రాధాన్యత ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారులకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేశానని పటేల్ పెత్తనం గిరికి పులిస్టాప్ పెట్టించానని అన్నారు ప్రజలు ఎవ్వరైనా సరే తన అవసరాలను నేరుగా తనతో చెప్పుకొని లబ్ధి పొందవచ్చునని సూచించారు వికారాబాద్ పక్కన కేరెల్లి గ్రామం అని ఎప్పుడు అందుబాటులో ఉండే లోకల్ వ్యక్తిగా మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించడానికి ఓటు వేయాలని కోరారు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా లబ్ధిదారులకు అందించారని అన్నారు 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఇప్పుడు ఆరు గ్యారెంటీ పథకాల కార్డుతో ప్రజల ముందుకు వచ్చి వారిని మభ్యపెట్టే ప్రయత్నం



చేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లు నమ్మవద్దని మరోసారి వారి చేతిలో మోసపోవద్దని కోరారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే అధిక వ్యయం చేసే అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని అన్నారు అధిక రాబడి వచ్చే సంక్షేమ పథకాలు కావాలాఆచరణ కానీ ఆచరించలేని కాంగ్రెస్ పథకాలు కావాలా ప్రజలు ఆలోచించాలని కోరారు 60 ఏళ్లలో లేని అభివృద్ధి ఆరేళ్లలో చేసి చూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి దీవించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జెడ్పిటిసి మధు ఎంపీపీ లలిత వెంకటేష్ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి సిరిపురం సర్పంచ్ మల్లయ్య కోటమ్మర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రా చ య్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు వివిధ పార్టీల నుంచి సీనియర్ నాయకులు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు

# కాంగ్రెస్ పార్టీలో నిరసన సెగ

- కష్టకాలంలో పార్టీని ముందుండి నడిపిన నాయకులను దూరం పెడితే ఎలా
- పాయానికి టికెట్ వచ్చినందుకు మాకు సంతోషమే
- కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి ఒంటెద్దు పోకడలు
- కాదంటారా కలుపుకుపోతారా


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురిజల గోపి నాయకత్వంలో కమలాపురం గ్రామ ప్రజల సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమలాపురం కమిటీ అధ్యక్షుడిగా మునిగేలా లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సంతపురి కొండబాబు, జనరల్ సెక్రటరీగా గుమ్మాల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీగా మునిగల వెంకటేష్, కమలపురం మహిళ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గా గుమ్మాల లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ గా గుమ్మాల దుర్గ, జనరల్ సెకరటరీగా వసం రమణ, జాయింట్ సక్రటరీగా శ్యామల నర్సమ్మలను ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా కమలా పురం గ్రామ ప్రజలు మాట్లాడుతూ కామలాపురం గ్రామస్తులకు పక్కా ఇల్లు నిర్మణ పరిష్కారం చూపించే నాయకులే గ్రామంలోకి వచ్చి ఓట్లు అడగాలని పక్క ఇల్లు నిర్మించి ఇస్తా అనీ హామీ ఇచ్చే నాయకులకి మాత్రమే ఓట్లు వేస్తామని తెలిపారు. గురజాల గోపి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కమలాపురం గ్రామస్తులకు పక్క ఇల్లు నిర్మించి ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని వారికి హమి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి ఒంటెద్దు పోకడలు మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను పట్టించుకోకపోవడం అందర్నీ కలుపోలుకొని పోకుండా దూరం పెట్టడం ఎంతవరకు సమంజసమని పినపాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎండి నూరుద్దీన్, బూర్గుల కిరణ్ మోహన్, షరీఫ్, షాబీర్, ముత్తయ్య, కిషన్ నాయక్, మాధవ రెడ్డి, కమలాపురం గ్రామ ప్రజలు సుమారు 300 మంది పాల్గొన్నారు.



# సంపాదకీయం

## హామీలు సరే.. నిధుల సంగతేంది?

....సోమవారం 30-10-2023



తెంగాణలో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటీలు పడి ఎన్నికల హామీలు గుప్పించాయి. ప్రధానంగా రైతులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని హామీలు ప్రకటించాయి. ఈ రెండు పార్టీలూ ఆ వర్గాల ఓట్లపైనే ఆశలు పెట్టుకున్నాయి. వీరి కోసం ప్రకటించిన హామీలకు వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఈ రెండు పార్టీలు ప్రధానంగా ప్రస్తావించిన రైతుబంధు పథకాన్నే చూస్తే.. ఈ ఏడాది అంటే 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.15,075 కోట్లను బ్జడెట్‌లో కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. ప్రస్తుతం ఎకరానికి ఏడాదికి రూ.పది వేలు చొప్పున రైతులకు రైతుబంధు ఇస్తోంది. ఇదే హామీ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని ప్రకటించింది. అంటే ప్రస్తుతం ఇస్తున్నట్లుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు బంధు అమలు చేయాలంటే దాదాపు రూ.22 వేల కోట్లు కావాలి. అదే బీఆర్ఎస్ మాత్రం వచ్చే ఐదేళ్లలో సాయాన్ని రూ.16వేల కోట్లకు పెంచుతామని హామీ ఇచ్చింది. ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి మాత్రం రూ.12వేలు చేస్తామని ప్రకటించింది. ఇలా పెంచేందుకు దాదాపు రూ.18వేల కోట్లకు బ్జడెట్ పెంచాల్సి ఉంటుంది. ఈ లెక్కన రైతుబంధు విషయంలో ఆయా పార్టీలు అధికారంలోకి వచ్చే దాన్ని బట్టి ప్రస్తుతం కేటాయిస్తున్న బ్జడెట్ కంటే అధికంగా రూ.3 నుంచి 7వేల కోట్లు అవసరమవుతాయని స్పష్టంగా తెలుస్తోంది. కాబట్టి, కాంగ్రెస్, బీఆర్ఎస్ మేనిఫెస్టోల ఆధారంగా ఏ మేరకు నిధులు అవసరం అవుతాయో ఇప్పటికే కొన్ని అంచనాలున్నాయి. ఇప్పుడున్న రాష్ట్ర బ్జడెట్ 2023-24 సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.2.90 లక్షల కోట్లకు అదనంగా మరో రూ.90వేల కోట్లు అవసరం అవుతాయి. అంత బ్జడెట్ ఎక్కడి నుంచి తీసుకువస్తారనేది అసలు ప్రశ్న. దీనికి సంబంధించి సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంది. ఇక, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా ఫించన్ని రూ.2,016ను రూ.4,000కు పెంచుతామని ప్రకటించింది. ఆసరా పింఛన్ల అర్హత వయసును ప్రభుత్వం 57 ఏళ్లకు తగ్గించింది. దీని ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా 53,09,474 మంది పింఛనుదారులున్నారు. ప్రస్తుతం దీని కోసం ఏటా పెడుతున్న ఖర్చు రూ.11,628 కోట్లు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలో భాగంగా లెక్కలు వేసుకుంటే రూ.21,237కోట్లు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి పింఛన్లు రూ.3,016కు పెంచుతామని ప్రకటించింది. తర్వాత నాలుగేళ్లలో రూ.5,00 ఏటా పెంచుతూ రూ.5,016 చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి బ్జడెట్‌లో రూ.16,013 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. వికలాంగుల పింఛన్లు మరో రూ.1000 పెంచుతామని కూడా పార్టీలు ప్రకటించాయి. కాబట్టి దానికి అదనపు నిధులు అవసరం. మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ ధర రూ.500కు తగ్గించడం వంటి హామీలున్నాయి. ఈ హామీలు అమలు చేయాలంటే రూ.5-6వేల కోట్లు అవసరం అవుతాయి. వీటన్నిటి దృష్ట్యా, పార్టీలు ప్రకటిస్తున్న హామీలు అమలు చేయాలంటే ఆర్థికంగా పెద్దఎత్తున భారం పడటం ఖాయం. అధికారంలోకి రావాలనే కాంక్షతో హామీలు ఇస్తున్నారే తప్ప ఆదాయం ఎలా వస్తుందనేది ఆలోచన చేయడం లేదని అనిపిస్తోంది. ఇప్పటికే ఎఫ్ఆర్బీఎం పరిమితులు దాటుకుని అప్పులు చేశారు. కొత్త పథకాలు తీసుకువచ్చినా, కొత్త పథకాలు ప్రవేశపెట్టిన అప్పులు మరింత చేయాల్సి ఉంటుంది. ఓటర్లను ఆకర్షించేందుకు ఒకరు ఒక పథకం ప్రకటిస్తే.. మరొక పార్టీ దానికి మరింత హంగులు అద్ది ప్రకటిస్తోంది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించింది.ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.955గా తెలంగాణలో ఉంది. రూ.455 సబ్సిడీని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. తర్వాత బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలో ఏకంగా గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని చెప్పింది. ఇలా ఒకరు ఒక పథకం ప్రకటిస్తే.. దాన్ని మరింతగా పెంచి మరొక పార్టీ ప్రకటించడం ఆనవాయితీగా మారింది.నిపుణుల అంచనా ప్రకారం దళితబంధు, బీసీ బంధు వంటి పథకాల కింద లబ్దిదారులందరికీ ఒకేసారి ఇవ్వాలనుకుంటే రూ.2.50లక్షల కోట్లు కావాలి. ఈ ఏడాది ఆర్థిక లోటు రూ.38,235 కోట్లుగా ఉంది. ఈ పరిస్థితుల్లో నీటి పారుదల ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూనే కొత్త పథకాలకు నిధులు కేటాయించాలి. కేవలం రూ.4,882 కోట్ల రెవెన్యూ మిగులుతో రూ.లక్ష కోట్ల విలువైన పథకాలను ఏ విధంగా అమలు చేస్తుందనేది ప్రభుత్వం చెప్పాలి. అంతిమంగా అప్పులు చేసి పథకాలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు తెలంగాణ రాష్ట్ర బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల 80 వేల కోట్లకు పెంచాల్సి ఉంటుంది. రైతుబంధు, ఆసరా పింఛన్లు, దళితబంధు, బీసీ బంధు సహా ప్రస్తుతం ప్రకటించిన హామీలను లెక్కగడితే ఈ అంచనా వచ్చింది. మరి ఈ లోటును ప్రభుత్వం ఎలా అధిగమిస్తుంది? ఒకటి అప్పులు చేయాలి..రెండు ప్రజలపై పన్నుల భారం మోపాలి. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా ప్రభుత్వం అప్పులు చేసింది. కాబట్టి ఎవరు అధికారంలోకి వచ్చినా పన్నుల భారం కచ్చితంగా ప్రజలపై ఉంటుందని దీనిని బట్టి అర్థమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సొంత పన్ను ఆదాయం ఈ

# ప్రభుత్వ విజయాలే గెలుపు

## అస్త్రాలుగా సాగిపోతున్న బఘేల్!

రాయపూర్ : గిరిజనుల ప్రాబల్యం కలిగిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని 90 శాసనసభ స్థానాలకు రెండు దశలుగా ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ ఏడున 20 స్థానాకు, 17న మిగిలిన 70 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.ఐతే, పోలింగ్ తేదీ సమీపిస్తున్నప్పటికీ ప్రచారం ఇంకా ఊపందుకోలేదు. బీజేపీ, కాంగ్రెస్ ప్రధానంగా బరిలో ఉండగా.. ఆమ్‌ఆద్మీ పార్టీ రెండోసారి తన అదృష్టం పరీక్షించుకుంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రమణ్ సింగ్ నాయకత్వంలోని బీజేపీ సవాలు విసురుతోంది. రమణ్ సింగ్ 2003 నుంచి 2018 వరకు ముఖ్య మంత్రిగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రధానంగా అవినీతినే అస్త్రం అధికార కాంగ్రెస్ మీద ప్రయోగిస్తోంది. కాగా, హస్తం పార్టీ మాత్రం సంక్షేమ పథకాలు, ఉద్యోగ, ఉపాధి కల్పనలను నమ్ముకుంది. తిరిగి అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం పునరుద్ఘాటించారు. నిరుద్యోగ యువత ఖాతాల్లో నేరుగా రూ.2,500 జమ చేస్తామని...ఇందుకోసం రూ.250 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. ఈ ఐదేళ్లలో తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ముఖ్యమంత్రి బఘేల్ ప్రజలకు వివరిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) విడుదల చేసిన గణాంకా లప్రకారం ..నిరుడు నవంబరులో రాష్ట్రంలో నిరుద్యోగ రేటు కేవలం 0.1 శాతం మాత్రమే. ఇది దేశంలోనే అత్యల్పం. అదే నెలలో దేశంలో సగటు నిరుద్యోగ రేటు 8.2 శాతంగా నమోదైంది. మరోవైపు, ఛత్తీస్‌గఢ్ మాతృ రాష్ట్రం మధ్యప్రదే శ్‌లో నిరుద్యోగ రేటు 6.2 శాతంగా ఉండటం గమనార్హం. ఈ గణాంకాలనే కాంగ్రెస్ తన ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకుంటోంది. పట్టణ-గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమతూకం చేసేందుకు, నూతన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగానే నిరుద్యోగం తక్కువగా ఉందని తెలిపింది. కోవిడ్ సమయంలో దేశంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా 2020 ఏప్రిల్‌లో దేశంలో నిరుద్యోగ రేటు అత్యధిక స్థాయికి అంటే 23.5శాతానికి కి పెరిగింది. ఆ సమయంలో సైతం ఛత్తీస్‌ఘర్‌లో 3.4శాతం నిరుద్యోగ రేటు మాత్రమే నమోదైందని సీఎంఐఈ తెలిపింది. కోవిడ్, లాక్‌డౌన్ కారణంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలలో ఛత్తీస్‌గఢ్ అగ్రస్థానంలో నిలిచిందని ఆ సమయంలో ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ ప్రశంసించారు. రాష్ట్రంలో పెరిగిన వరి సాగు కారణంగా ఆహార ధాన్యాల నిల్వలు పెరిగాయని, ఈ పరిణామం దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపకరించిందని ఆయన చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి దేశంలోనే అతి తక్కువగా ఛత్తీస్‌గఢ్‌లో 0.8శాతం నిరుద్యోగ రేటు నమోదైంది. నిరుద్యోగ అలవెన్సు పథకం కింద 12వ తరగతి ఉత్తీర్ణులైన, కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల కంటే తక్కువగా ఉన్న 18-35 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగులకు నెలకు రెండున్నర వేల రూపాయల అలవెన్సు అందజే స్తోంది. రాష్ట్రంలో నమోదైన 1.29 లక్షల మంది నిరు ద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో అలవెన్సులు జమ అవుతు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామ కాల కోసం శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తోంది.2019 సెప్టెంబర్ నుంచి ఛత్తీస్‌గఢ్ లో నిరుద్యోగం తక్కువగానే ఉంటోంది. అంతకుముందు రమణ్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ రేటు అత్యధికంగా 22.2 శాతంగా ఉంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో ఓసారి పరిశీలిస్తే?రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం, రుణమాఫీలు, కనీస మద్దతు ధరల అమలు కారణంగా నిరుద్యోగం తగ్గిపోయిందని కాంగ్రెస్ తెలిపింది. వ్యవసాయం ద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. రాష్ట్రంలో రైతుల సంఖ్య 15 లక్షల నుంచి 26 లక్షలకు పెరిగింది. ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించి గిరిజనుల నుంచి 65 రకాల అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసింది. తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన చేకూరింది. అంతేకాక తునికాకు సేకరణ ధరను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచింది. మత్స్య పరిశ్రమకు, లక్క ఉత్పత్తికి వ్యవసాయ హోదా కల్పించింది. సంప్రదాయ వృత్తులు నిర్వహించే వారికి, చేనేత కళాకారులకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించింది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం జరిపింది. గోధన్ న్యాయ యోజనను విస్తరించింది. ఈ పథకం కింద గో మూత్రం కొనుగోలును ప్రారంభించింది. గ్రామీణ పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి వాటిలో ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పింది. ఐదు వేల మందికి పైగా నిరుద్యోగ ఇంజినీర్లను నమోదు చేసి, వారిలో 1,500 మందికి రూ.200 కోట్ల విలువైన పనులు కల్పించింది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. అదే విధంగా రాష్ట్రంలోని అడవుల ద్వారా 14 లక్షల కుటుంబాలకు పనులు కల్పించింది.

# రైలు ప్రమాద బాధితులకు టిడిపి అండ

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): విజయనగరం జిల్లా, కంటకాపల్లి దగ్గర జరిగిన రైలు ప్రమాద ఘటన చాలా బాధాకరమని, బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ సహాయక చర్యల్లో పాల్గొనేందుకు రెండు టీడీపీ (౨ఆఖ) బృందాలను ఏర్పాటు చేశామని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలను టీడీపీ బృందం సభ్యులు పరామర్శించి అండగా నిలుస్తారన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర రైలు ప్రమాదం సంభవించింది. కొత్తవలస మండలం కంటకాపల్లి- జామి మండలం అలమండ మధ్యలో సిగ్నల్ లేక ఆగి ఉన్న పలాస ప్యాసింజర్‌ను 7గంటల సమయంలో విశాఖ నుంచి వస్తున్న రాయగడ ప్యాసింజర్ ట్రైను వెనుక నుంచి బలంగా ఢీకొంది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 60 మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రమాదంలో పలాస ట్రైను గార్డు బోగి, దీనికి ముందున్న మహిళల బోగి అలాగే ఢీ కొట్టిన రాయగడ ట్రైను ఇంజన్, దీని వెనక ఉన్న బోగి దెబ్బతిన్నాయి. గాయపడిన వారిని విజయనగరం జిల్లా కేంద్రాసుపత్రికి రాత్రి 8.30 గంటల సమయంలో తరలించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించి.. చిన్న, చిన్న గాయాలైన వారిని విజయనగరం తీసుకొచ్చారు. విషమంగా వున్న వారిని సైతం విశాఖకే తరలిస్తున్నారు. ఘటనపై కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ ఘటనతో చీపురుపల్లి రైల్వేస్టేషన్ వద్ద రాత్రి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను చాలా సేపు నిలిపివేశారు. ప్రమాద స్థలికి ఒకవైపు మామిడి తోటలు, చెరువు... మరో పక్క వరి పొలాలు ఉన్నాయి. రాత్రి సమయం కావడంతో సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక యువత, ప్రభుత్వ యంత్రాంగం చాలా ప్రయాస పడాల్సి వచ్చింది. ప్రమాదం జరిగాక తొలుత అలమండ, కుద్దిపాలెం, అలమండ సంత, భీమాళి గ్రామాలకు చెందిన స్థానికులు పరుగున వచ్చారు. క్షతగాత్రులను బయటకు తీసుకువచ్చారు. ఆందోళనతో వున్నవారికి సపర్యలు చేశారు. ఇంతలో రైల్వే పోలీస్‌లు, రిజర్వడ్ పోలీస్‌లు, సివిల్ పోలీస్‌లు, ఎన్‌డీఆర్‌ఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి. క్షతగాత్రులను స్ట్రెచర్‌పై దూరంగా వున్న రోడ్డు వరకు మోసుకెళ్లారు. అది కూడా మట్టి రోడ్డు కావడంతో చాలా ఇబ్బంది పడ్డారు. బోగీలను గ్యాస్ కట్టర్ల ద్వారా విడదీస్తుండగా మొదట్లో ఏడుగురి మృతదేహాలు బయటపడ్డాయి. తరువాత ఆ సంఖ్య పెరుగుతూ వచ్చింది. క్షతగాత్రులను విశాఖ, విజయనగరం ఆసుపత్రుల కు తరలిస్తున్నారు. కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. విశాఖ, విజయనగరం వైద్య కళాశాలల వారు కూడా సహాయకచర్యల్లో పాల్గొంటున్నారు. 108 వాహనాలు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఆసుపత్రుల డాక్టర్లు, రైల్వే శాఖ డాక్టర్లు చేరుకుని ప్రథమ చికిత్స అందిస్తున్నారు. శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఘటనా స్థలానికి చేరుకుని అర్ధరాత్రి ఒంటిగంట వరకు సహాయక చర్యలపై సూచనలు ఇచ్చారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం

సిద్దిపేట,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డిపై ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రభాకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ప్రభాకర్ రెడ్డిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.

## ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడికి తీవ్ర ఖండన

### ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు

విజయవాడ,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): కావలిలో ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన నిందితులలో కొంతమందిని పోలీసులు అరెస్ట్ చేశారని, ప్రధాన నిందితుడిని కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగస్తులు ప్రజలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి చేరవేస్తారని, ఇది కూడా ఒక సేవ లాంటిదేనని అన్నారు. కొంత మంది వైసీపీ శ్రేణులు తిరుపతి జిల్లా, పీలేరు ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్‌పైన దాడి చేశారని, వాళ్ళపై కూడా ముఖ్యమంత్రి జగన్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బండి శ్రీనివాసరావు కోరారు. తమకు ఇంకా రావాల్సిన మరికొన్ని డిఏలను కూడా వేంటనే రిలిజ్ చేయాలని, 1200 కోట్లు రూపాయలు, డిఏలు, ఇతర అలవెన్సులు కూడా రావాలని... అవి కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులకు కూడా డిఏలు రావాల్సి ఉందని, రాష్ట్రంలో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని, వారి జీతాలు పెంచాలన్నారు. నవంబర్ 3న ఢిల్లీలో రామ్‌లీలా మైదానంలో లక్షల మందితో సీపీఎస్ వద్దని.. పాత పెన్షన్ విధానాన్ని అమలు [redacted] తెలిపారు.

## రైలు ప్రమాదం చాలా బాధాకరం : బివి రాఘవులు

విజయనగరం,అక్టోబర్30(ఆర్ఎన్ఎ):

కంటకాపల్లి రైలు ప్రమాదంలో గాయపడిన వారిని సీపీఎం సీనియర్ నేత బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా బీవీ రాఘవులు మాట్లాడుతూ.. రైలు ప్రమాదం జరగడం చాలా బాధాకరమన్నారు. తీవ్ర గాయాలైన వారికి ప్రత్యేక చికిత్స అందించాలన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా క్షతగాత్రుల్లో ఉన్నారన్నారు. వారికి అవసరమైన సహకారం అందించాలని బీవీ రాఘవులు అన్నారు. బాలాసోర్ ఘటన జరిగిన తక్కువ సమయంలోనే ఈ ప్రమాదం జరగడం దారుణమన్నారు. కేంద్రం, రైల్వే అధికారులు శిక్ష వేసుకోవాలన్నారు. బాలాసోర్ వంటి దుర్ఘటన జరిగిన తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.50 లక్షలు, శాశ్వత అంగవైకల్యం చెందిన వారికి రూ.25 లక్షల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని రాఘవులు డిమాండ్ చేశారు.

## గాజాలో ఆకలి కేకలు

గాజా స్ట్రిప్, అక్టోబర్ 30(ఆర్ఎన్ఏ)ః

ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం తీవ్రమవుతోంది. గాజా ను ఇజ్రాయెల్ దిగ్బంధించడంతో అక్కడ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతున్నాయి. ఆహారం, ఇత ర నిత్యావసరాల కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. ఆహార సంక్షోభం చుట్టుముడుతున్నది. ఈ క్రమంలో ఆదివారం వేలాది మంది ప్రజలు ఐక్యరాజ్యసమితి గోదాముల్లోకి చొరబడి ఆహార, ఇతర నిత్యావసర పదార్థాలను ఎత్తుకెళ్లారు. గోదాముల్లోకి చొరబ డటం ఆందోళనకర అంశమని, ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందనడానికి ఇది సంకేతమని ఐక్యరాజ్యసమితి మానవతా విభాగం గాజా డైరెక్టర్ థామస్ పేర్కొన్నారు.

ఇది ఇలావుంటే, గాజాపై రెండో దశ యుద్ధం ప్రారంభించామని.. హమాస్ సైనిక, ప్రభుత్వ సామ ర్థ్యాలను ధ్వంసం చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. భూ తల, గగన, జల మార్గాల ద్వారా దాడులు కొనసాగిస్తామని తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల కారణం గా ఇప్పటివరకు 8 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్టు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఇజ్రాయల్ వద్ద బందీగా ఉన్న పాలస్తీనియన్లందరినీ విడిచిపెడితే తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచి పెడతామని హమాస్ అగ్ర చేసిన ప్రతిపాదనను ఇజ్రాయెల్ సైన్యం తిరస్కరించింది.

## ముస్లింలపై ప్రయాణ నిషేధాన్ని పునరుద్ధరిస్తానన్న ట్రంప్

వాషింగ్టన్, అక్టోబర్ 30(ఆర్ఎన్ఏ)ః తాను మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ముస్లిం దేశాల నుంచి పౌరుల రాకపోకలపై నిషేధాన్ని పునరుద్ధరిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రిపబ్లికన్ యూదు కూటమి వార్షిక సమావేశంలో శనివారం ఆయన ప్రసంగిస్తూ.. 'ప్రయాణ నిషేధం మీకు గుర్తుందా? నేను రెండోసారి అధ్యక్షుడినైన తొలి రోజే ఆ నిషేధాన్ని తిరిగి పునరుద్ధరిస్తా. మన దేశంలో బాంబు పేలుళ్లను ఇష్టపడే వ్యక్తులు మన దేశంలోకి ప్రవేశించాలని మ నం కోరుకోవద్దు. అందుకే ఈ నిషేధం. గతంలో మా ప్రభుత్వ యంత్రాంగం తీసుకొచ్చిన ఈ చర్య అద్భుత విజయం సాధించింది. నా హయాంలో ఒక్క దుర్ఘటన జరగకపోవడానికి చెడు వ్యక్తులను దేశంలోకి అనుమతించకపోవడమే కారణం' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్, లిబియా, సోమాలి యా, సిరియా, యెమెన్, ఇరాక్, సూడాన్ వంటి దేశాలకు చెందిన పౌరులు అమెరికాలో అడుగు పెట్టకుండా ట్రంప్ తన హయాంలో ఆంక్షలు విధించారు. ట్రంప్ ప్రకటనను శ్వేతసౌధం తప్పుప ట్టింది. ఇస్లోమోఫోబియాకు వ్యతిరేకంగా అధ్యక్షుడు బైడెన్ చర్యలు తీసుకున్నారని, ఇదే విధానాన్ని కొనసాగిస్తారని శ్వేతసౌధం అధికార ప్రతినిధి ఆండ్రూ బేట్స్ వెల్లడించారు. కాగా, వచ్చే ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధిస్తే ఆ నాలుగేళ్లు 'గందరగోళం, కక్ష సాధింపులు, నాటకాలతో సాగుతుంది. ఆ పరిస్థితి అమెరికాకు ప్రమాదకరం' అని రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ [redacted]న్న నిక్కీ హేలీ లాస్ [redacted]స్‌లో [redacted]రు.





## అదానీ గ్రీన్ ఎనర్జీ నికర లాభం రూ.372 కోట్లు

దిల్లీ: అదానీ గ్రూప్‌నకు చెందిన పునరుత్పాదక ఇంధన సంస్థ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 149% వృద్ధితో రూ.372 కోట్లకు చేరుకుంది.గతేడాది ఇదే కాలంలో రూ.149 కోట్లు. ఈ త్రైమాసికంలో సంస్థ ఏకీకృత మొత్తం ఆదాయం గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 53.7% పెరిగి రూ.1,684 కోట్ల నుంచి రూ.2,589 కోట్లకు చేరుకుంది. సౌర, పవన,

హైబ్రిడ్ పోర్ట్‌ఫోలియోలలో సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో మొత్తం ఇంధన విక్రయాలు 87% పెరిగి 5,737 మిలియన్ యూనిట్లకు చేరాయి.

గతేడాది ఇదే కాలంలో ఇది 3,067 మిలియన్ యూనిట్లు అని సంస్థ తెలిపింది.




## గడువులోపు క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లిస్తున్నారా?

దిల్లీ: బ్యాంకులు క్రెడిట్ కార్డులను విరివిగా అందిస్తున్నాయి. చాలా వరకు బ్యాంకులు వినియోగదారులకు వేరే బ్యాంకులో ఖాతా ఉన్నా సరే.. వారికి తమ బ్యాంకు క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నాయి.

సాధారణ షాపింగ్ నుంచి యుటిలిటీ బిల్లులు చెల్లించడం వరకు.. ఇంకా అత్యవసర పరిస్థితుల్లో నగదు ఉపసంహరించుకోవడానికి కూడా క్రెడిట్ కార్డును ఉపయోగించొచ్చు. గడువులోపు నిర్దేశిత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అలా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇక్కడ చూద్దాం..

బాధ్యతాయుత ప్రవర్తన

మీరు గడువు తేదీకి ముందే మీ క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించినప్పుడు బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తన, బలమైన చెల్లింపు చరిత్రను ప్రదర్శించొచ్చు. మెరుగైన క్రెడిట్ స్కోరుతో పాటు మీ ఆర్థిక ఆరోగ్యంపై అనేక సానుకూల ప్రభావాలుంటాయి. అలాగే, ఈ ఆర్థిక క్రమశిక్షణ భవిష్యత్ ఆర్థిక శ్రేయస్సును సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. మీరు లోన్/మరొక క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసినప్పుడు బ్యాంకు మీ బాధ్యతాయుతమైన ప్రవర్తను పరిగణనలోకి తీసుకుంటుంది. మీ లోన్‌ను వేగంగా మంజూరు చేస్తుంది. లేదా ఎక్కువ మొత్తాన్ని ఆమోదించొచ్చు.

**సీయూఆర్**

క్రెడిట్ వినియోగం అనేది క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ల నిష్పత్తిని, క్రెడిట్ పరిమితులను సూచిస్తుంది. కన్స్యూమర్ ఫైనాన్షియల్ ప్రొటెక్షన్ బ్యూరో




(%జఖీూదీ%) ప్రకారం.. నిపుణులు క్రెడిట్ వినియోగాన్ని మీకు అందుబాటులో ఉన్న క్రెడిట్‌లో 30% కంటే తక్కువగా ఉంచాలని సిఫార్సు చేస్తున్నారు. కాబట్టి మీ నెలవారీ క్రెడిట్ కార్డు బిల్లు ఈ నిష్పత్తిని దాటుతున్నట్లైతే.. మీ క్రెడిట్ కార్డు బిల్లులను ముందుగానే చెల్లించి మీ బాకీ ఉన్న బ్యాలెన్స్ తగ్గించుకోవచ్చు. అప్పుడు క్రెడిట్ వినియోగం తక్కువగా నమోదవుతుంది. తక్కువ క్రెడిట్ వినియోగ నిష్పత్తి మీ క్రెడిట్ స్కోరుకు అనుకూలంగా ఉంటుంది. మీరు క్రెడిట్‌పై ఎక్కువగా ఆధారపడడం లేదని, ఆర్థిక నిర్వహణ సమర్థంగా అమలు చేస్తున్నారని సూచిస్తుంది.

పెనాల్టీ


గడువు తేదీకి ముందే క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించడం వల్ల ఆలస్య చెల్లింపు జరిమానాలు, రుసుములను నివారించొచ్చు. గడువు తేదీ దాటిన చెల్లింపులపై కనీస పెనాల్టీ కింద రూ.500జీఎస్‌టీ ఉంటుంది. చెల్లింపులు ఆలస్యమయ్యే కొలదీ కాలవ్యవధిని బట్టి జరిమానా పెరిగిపోతుంది. మీ కార్డు పేమెంట్‌లను పదేపదే మిస్ చేయడం వల్ల పెద్ద మొత్తంలో బకాయిలు పెరగడమే కాకుండా.. వడ్డీ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. దీంతో క్రెడిట్ కార్డు ఖాతాను మూసివేయాల్సి రావచ్చు. అలా చేయడం వల్ల కూడా సిబిల్ స్కోరు తగ్గుతుంది. చెల్లింపుల తేదీని మర్చిపోకుండా ఉండడానికి అవసరమైతే మీ క్రెడిట్ కార్డు చెల్లింపులను ముందుగానే షెడ్యూల్ చేసుకోవాలి. ఆటోమేటిక్ చెల్లింపులు సెటప్ చేయవచ్చు. లేదా మీ ఫోన్‌లో రిమైండర్‌ను సెట్ చేసుకోవచ్చు.

**క్రెడిట్ స్కోరు**

గడువుతేదీలోపు చెల్లింపులు మీ క్రెడిట్ స్కోరును ప్రభావితం చేసే అత్యంత ముఖ్యమైన కారకాల్లో ఒకటి. కాబట్టి ముందుగానే కార్డు బిల్లులు చెల్లించడం వల్ల వేగంగా క్రెడిట్ స్కోరు మెరుగుపడుతుంది. కాలక్రమేణా మీ సానుకూల చెల్లింపు ప్రవర్తన మీ క్రెడిట్ స్కోరుపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. మీ క్రెడిట్ స్కోరు దీర్ఘకాలిక క్రెడిట్ ప్రవర్తనను ప్రతిబింబిస్తుంది. రుణాలు, యుటిలిటీ బిల్లులతో సహా అన్ని బిల్లులు సకాలంలో చెల్లిస్తే..మీ క్రెడిట్ స్కోరు త్వరగా మెరుగుపడుతుంది.

## AI అంటే భారతీయులకు భయమే..

### జాబ్ ఎక్కడ పోతుందేమోనని!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ఖఱ%) కారణంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే 'తాము జాబు కోల్పోతామనే' ఆందోళన భారతీయుల్లో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇంతకి భారత్‌లో ఏఐతో ఏయే రంగాల ఉద్యోగులు ప్రభావితం కానున్నారు?ప్రముఖ స్టాఫింగ్ సంస్థ రాండ్‌స్టాడ్ పలు దేశాల్లో వార్షిక సర్వే నిర్వహించింది. ఆ సర్వేల్లో అమెరికా,
యూకే, జర్మనీ వంటి దేశాలతో పోలిస్తే.. ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు ఏఐ కారణంగా ఉద్యోగం పోతుందేమోనన్న భయం వ్యక్తం చేసినట్లు తెలిపింది.ముఖ్యంగా, మనుషుల స్థానంలో ఏఐ ఆటోమేషిన్‌ను వినియోగించే రంగాలైన బిజినెస్ ప్రాసెసింగ్ అవుట్ సోర్సింగ్ (బీపీవో), నాలెడ్జ్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ (కేపీవో) సెక్టార్‌లలో పనిచేసే సిబ్బంది ఎక్కువమంది ఉన్నట్లు రాండ్‌స్టాడ్ నివేదిక హైలెట్ చేసింది.ప్రతి 10 మందిలో ఏడుగురురాండ్ స్టాడ్ వర్క్ మానిటర్ క్యూ3 2023 ఎడిషన్‌లో ఉద్యోగుల స్కిల్స్ డిమాండ్స్, కృత్రిమ మేధ ప్రభావంపై 1606 మందితో సర్వే నిర్వహించింది. ఇందులో 55శాతం మంది పురుషులు ,45శాతం మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. వీరిలో ప్రతి పది మందిలో ఏడుగురు కృత్రిమ మేధ తాము చేస్తున్న రంగాలపై ప్రభావం చూపుతుందని నమ్ముతున్నారని వెల్లడైంది. అదేవిధంగా, వచ్చే ఐదేళ్లలో టెక్నాలజీ సంబంధిత నైపుణ్యాల ప్రాముఖ్యతను సమానంగా ప్రతిస్పందించారు

. రాండ్‌స్టాడ్ సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది తమ ఉద్యోగాల్లో ఏఐని ఉపయోగిస్తున్నారని, గత ఏడాది కాలంలో కేవలం 6 శాతం మంది మాత్రమే ఏఐపై శిక్షణ పొందలేదని వెల్లడించారు.ఉద్యోగాలకు రాజీనామా చేస్తాం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తర్వాత ఆ స్థాయిలో ఐటి, సాంకేతికతను ఉపయోగించడం, నిర్వహించడం, అర్థం చేసుకోవడం, అంచనా వేయడంపై 28 శాతం, నిర్వహణ, నాయకత్వ నైపుణ్యాలాపై 27శాతం మంది తమ స్కిల్స్‌ను పెంచుకోవాలని భావిస్తున్నట్లు అధ్యయనం గుర్తించింది.



## ఇంగ్లండ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఏదో జరుగుతుంది..!

ప్రస్తుత ప్రపంచకప్‌లో వరుస పరాజయాలు (6 మ్యాచ?ల్లో 5 అపజయాలు) ఎదుర్కొంటూ ఘోర నిష్క్రమణ దిశగా పయనిస్తున్న ఇంగ్లండ్ జట్టుపై ఆ దేశ మాజీ కెప్టెన్, ప్రస్తుత కామెంటేటర్ ఇయాన్ మోర్గాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

భారీ అంచనాలతో బరిలోకి దిగి, ఇంత పేలవ ప్రదర్శన కనబర్చిన జట్టును నేనెప్పుడూ చూడలేదని ప్రస్తుత ఇంగ్లండ్ జట్టుపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు. జట్టులో ఏదో అస్థిరత స్పష్టంగా కనిపిస్తుంది.. డ్రెస్సింగ్ రూమ్‌లో ఏదో జరుగుతుందని అనుమానాలు వ్యక్తం చేశాడు.

గెలుపు కోసం జట్టు అవలంబిస్తున్న పద్ధతి, మ్యాచ్‌లను వారు కోల్పోయిన తీరు చూస్తుంటే ఏదో అనుమానం కలుగుతుందని బాంబు పేల్చాడు. 2019లో ఇంగ్లండ్‌కు ప్రపంచకప్ అందించి, ఆ దేశ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన మోర్గాన్, సొంత జట్టుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం క్రికెట్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

మోర్గాన్ చేసిన వ్యాఖ్యల్లో నిజానిజాలు ఎంత ఉన్నాయో తెలీదు కానీ, అతను చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రస్తుత ఇంగ్లండ్ జట్టు సభ్యుడు లివింగ్‌స్టోన్ స్పందించాడు. జట్టు సభ్యులందరికీ మోర్గాన్‌పై అమితమైన గౌరవం ఉంది. అతను ఈ తరహా వ్యాఖ్యలు చేసి తన స్థాయిని దిగజార్చుకున్నాడు. గుండెల పై చెయ్యి వేసుకుని చెప్పగలను అతను అన్న విధంగా జట్టులో

## సెంచరీ కోసం ఆడేవాళ్లు ఓ రకం.. జట్టు కోసం ఆడే వాళ్లు మరో రకం..

### రోహిత్ అలాంటి వాడే: గంభీర్

: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై భారత మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ ప్రశంసలు కురిపించాడు. నిస్వార్థంగా జట్టు విజయం కోసం పాటుపడేవాడే గొప్ప నాయకుడని..

రోహిత్‌లో ఆ లక్షణాలు మెండుగా ఉన్నాయని కొనియాడాడు. సెంచరీల కోసం ఆడే వాళ్ల కంటే జట్టు కోసం ఆడేవాళ్లే ముఖ్యమంటూ పరోక్షంగా విరాట్ కోహ్లిని విమర్శించాడు.

అజేయంగా ఆరు
సొంతగడ్డపై వన్డే ప్రపంచకప్-2023లో టీమిండియా వరుసగా ఆరు విజయాలతో మళ్లీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్న విషయం తెలిసిందే. టోర్నీ ఆరంభం నుంచి ఓటమన్నదే ఎరుగక ముందుకు సాగుతోంది రోహిత్ సేన.లక్నోలో ఆదివారం నాటి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌పై వంద పరుగుల తేడాతో గెలుపొంది సెమీస్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ శుబ్‌మన్ గిల్(9), విరాట్ కోహ్లి(0), శ్రేయస్ అయ్యర్(4) పూర్తిగా విఫలం కాగా రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు.

మొత్తంగా 101 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 10 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 87 పరుగులు సాధించాడు. కెప్టెన్‌తో పాటు కేఎల్ రాహుల్(39), సూర్యకుమార్



యాదవ్(49) రాణించడంతో 229 పరుగులు చేయగలిగింది టీమిండియా.

రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్
ఈ క్రమంలో లక్ష్య ఛేదనలో భారత బౌలర్లు విజృంభించడంతో 129 పరుగులకే ఆలౌట్ అయిన ఇంగ్లండ్ 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది.

ఈ నేపథ్యంలో స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన మాజీ ఓపెనర్ గౌతం గంభీర్.. రోహిత్ శర్మ కెప్టెన్సీ, ఇన్నింగ్స్‌ను కొనియాడాడు. "జట్టు నుంచి ఏం ఆశిస్తున్నాడో.. తానూ అదే చేసేవాడు నిజమైన లీడర్. జట్టులో ఉన్న బ్యాటర్లంతా రాణించాలని కోరుకోవడమే కాదు కెప్టెన్‌గా ఉన్నపుడు తానూ మెరుగ్గా ఆడితే స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

**అలాంటి వాళ్లే లీడర్లు**

అలా చేసే వాళ్లు లీడర్లుగా గుర్తింపు పొందుతారు. అంతేతప్ప.. పీఆర్(పబ్లిక్ రిలేషన్) గానీ.. మార్కెటింగ్ ఏజెన్సీ గానీ మనకోసం ఇలాంటి ప్రచారాలు చేయవు. టాప్ రన్‌స్కోరర్ల విషయంలో రోహిత్ పదో నంబర్ లేదంటే ఐదో నంబర్‌లో ఉండొచ్చు. లిస్టులో తను ఎక్కడ ఉన్నాడన్న విషయంతో అసలు సంబంధమే లేదు. దృష్టి మొత్తం ట్రోఫీ మీదనే ఉండాలి.

సెంచరీ కోసం ఒకలా.. జట్టు కోసం మరోలా

నవంబరు 19న పని పూర్తిచేయాలి. నీ లక్ష్యం కేవలం సెంచరీ పూర్తి చేయడం మాత్రమే అయితే.. నువ్వు ఆడే విధానం వేరుగా ఉంటుంది. అదే జట్టు కోసం వరల్డ్‌కప్ గెలవాలంటే మరో విధంగా ఉంటుంది. అలాంటపుడు మనకు నిస్వార్థమైన కెప్టెన్ కావాలి.

రోహిత్ శర్మ అలాంటి వాడే. అతడి నుంచి నేను కోరుకునేది ఇదే. దేశానికి ట్రోఫీ అందించాలి" అని గంభీర్ రోహిత్‌ను ప్రశంసిస్తూ.. పరోక్షంగా కోహ్లి 78వ సెంచరీ చేసిన తీరును విమర్శించాడు.

## 'టీమిండియాతో ఫైనల్‌కు వచ్చే జట్టు అదే..

### కానీ అక్కడ మాత్రం'



వన్డే ప్రపంచకప్-2023 రసవత్తరంగా సాగుతోంది. ఈ టోర్నీలో అతిథ్య భారత్ వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు 6 విజయాలు సాధించిన టీమిండియా సెమీస్ బెర్త్‌ను దాదాపు ఖారారు చేసుకుంది.

మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లండ్ పరిస్థితి మాత్రం మరీ ఘోరంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో ఐదింట ఓటమిపాలైన ఇంగ్లండ్.. సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. కాగా పాయింట్ల పట్టికలో టాప్-4లో వరుసగా భారత్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లు ఉన్నాయి. టాప్-4లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫైనల్ పోరుకు అర్హత సాధించే రెండు జట్లను ఆస్ట్రేలియా స్పిన్నర్ అస్టన్ అగర్ ఎంచుకున్నాడు. ఈ మెగా టోర్నీ ఫైనల్లో టీమిండియా, ఆస్ట్రేలియా తలపడతాయని అగర్ జోస్యం చెప్పాడు.వరల్డ్‌కప్ ఫైనల్ కచ్చితంగా భారత్- ఆస్ట్రేలియా మధ్య జరుగుతుంది. అయితే టీమిండియా టైటిల్ ఫేవరేట్ అంతా భావిస్తున్నారు. కానీ స్వదేశంలో వరల్డ్‌కప్ జరుగుతుండడంతో భారత జట్టుపై కచ్చితంగా ఒత్తిడి ఉంటుంది.

ఒత్తిడి ఎంత పెద్ద జట్టు అయినా తప్పులు చేస్తుంది. ఫైనల్లో ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ సాధిస్తే.. ప్రత్యర్థిపై పై చేయి సాధించే ఛాన్స్ ఉందని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అగర్ పేర్కొన్నాడు. కాగా అగర్ గాయం కారణంగా ఈ మెగా టోర్నీకి దూరమయ్యాడు.

# సీతారాం హీరోయిన్ తెలుగింటి కోడలు కాబోతుందా?



సీతారామం' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది మరాఠీ సోయగం మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ తెలుగుతో పాటు హిందీలో కూడా భారీ అవకాశాలను దక్కించుకుంటున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నాని, విజయ్ దేవరకొండ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీపై అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ అరవింద్ తాజాగా సైమా వేడుకలో మృనాళ్ థాకూర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో లావణ్య త్రిపాఠిను హైదరాబాద్‌కు వచ్చేయమ్మా అని దీవిస్తే తాను తెలుగింటి కోడలు అయిందని, ఇప్పుడు మృనాళ్‌ను కూడా అలాగే దీవిస్తున్నానని అరవింద్ తెలిపారు. దాంతో మృనాళ్ ఎవరైనా తెలుగు హీరోతో ప్రేమలో ఉన్నారా అని పలువరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మృనాళ్ థాకూర్ క్రేజ్ సౌత్ ఇండస్ట్రీలో బీభత్సంగా ఉంది. మరీ ముఖ్యంగా ఇటీవలే రిలీజైన హాయ్ నాన్న టీజర్‌లో మృనాళ్‌ను చూసి మురిసిపోతున్న యూత్ ఎందరో. అంతేకాకుండా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్‌లోనూ రెప్పపాటు మెరిసింది. ఇక ఈ రెండు సినిమాలు హిట్టయితే మట్టుకు మృనాళ్ క్రేజ్ పెరిగినట్లే. దీనితో పాటుగా తమిళంలో శివ కార్తికేయన్–ఏ.ఆర్ మురుగుదాస్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలోనూ మృనాళ్‌నే హీరోయిన్‌గా ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది.

## రెండో పెళ్లి గురించి ఫైర్ అయిన ప్రగతి

క్యారెక్టర్ ఆర్టిస్టుగా వందలాది సినిమాల్లో నటించిన ప్రగతి గురించి గత రెండు, మూడు రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. ప్రగతి త్వరలోనే రెండో పెళ్లి చేసుకోబోతుందని, వరుడు కూడా దొరికేసాడని పలు మీడియా వెబ్ సైట్‌లు రాసుకొచ్చాయి. కాగా తాజాగా ఈ వార్తలపై ప్రగతి స్పందించింది. పెళ్లిపై వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అసలు ఇలా ఫేక్ వార్తలను ఎందుకు పుట్టిస్తున్నారని ఫైర్ అయింది. అంతే కాకుండా తనపై వస్తున్న దృష్ప్ర చారలపై ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో ను అభిమానులతో పంచుకుంది. ఇతరుల వ్యక్తిగత జీవితాలపై వార్తలు రాసే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రగతి కోరింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వార్తలు ఎలా రాస్తారని మండిపడింది. గౌరవమైన పొజిషన్‌లో ఉన్నప్పుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కోరింది. అంతేకా కుండా వార్తలు ప్రచురించిన సంస్థపై ఫైర్ అయింది. కాగా ఆ వీడియోను కొద్ది సేపటికే డిలీట్ చేసింది. ప్రగతి 1993లోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. శభాష్ రాము అనే సినిమాలో ఓ చిన్న పాత్రలో మెరిసింది. ఆ తర్వాత దాదాపు తొమిదేళ్ల గ్యాప్ తీసుకుని బాబీ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చింది.




# చెప్పుతో కొట్టినట్లు ఇచ్చేసింది..?



అనసూయ టీవీ యాంకర్‌గా ఎంత ఫేమస్ అయిందో.. ప్రస్తుతం సినిమాల్లో ఆమె ఎంచుకున్న పాత్రలతోనూ అంతే పాపులర్ అయింది. ప్రస్తుతం. టీవీతోపాటు సినిమాలతోనూ బాగా బిజీగా గడుపుతోంది. క్యారెక్టర్ల ఎంపికలో ఆచితూచి అడుగేస్తుంది. ఇక ఆమె ఫైర్ బ్రాండ్ అన్న విషయం తెలిసిందే! సోషల్ మీడియాలో ఆమె పోస్ట్‌ల వల్ల ఎప్పుడూ ఏదో ఒక రచ్చ జరుగుతూనే ఉంటుంది. ఇక ట్రోలింగ్, మీమ్స్ అంటారా లెక్కలేనని. అయితే వీటిపై పెద్ద దృష్టి పెట్టదు అనసూయ. సమయం వచ్చినప్పుడు మాత్రం దీటుగా సమాధానం చెబుతుంది. తాజాగా మరోసారి నెటిజన్లకు టార్గెట్ అయింది అనసూయ. ఓ టీవీ ఛానల్‌లో జరిగే అవార్డ్ ఫంక్షన్ లో భాగంగా ఓ పెర్ఫార్మెన్స్ కోసం అనసూయ మహానటి సావిత్రి గెటప్ వేశారు. అంతే కాదు.. జమున, శ్రీదేవి, సౌందర్య లాగా కూడా కనిపించింది. గతంలో వారు నటించిన పాటలకు అనసూయ డాన్స్ చేసినట్టుగా ఆ ఫొటోలు చూస్తే తెలుస్తోంది. ఆ ఫొటోలనే సోషల్ మీడియాలో షేర్ చేసి "సావిత్రి, జమున, శ్రీదేవి, సౌందర్య పాత్రలకు పెర్ఫార్మ్ చేసే అవకాశం నాకు దక్కడం అదృష్టం. ఇదొక చిన్న ట్రిబ్యూట్‌లా ఉంటుంది" అని ట్వీట్‌లో పేర్కొంది. ఆ ఫొటోలు చూసి చాలామంది పాజిటివ్‌గా స్పందించారు. అచ్చం సావిత్రి గారిలా ఉన్నారు" అంటూ కామెంట్స్ చేశారు. ఓ నెటిజన అయితే 'ఎక్స్‌పోజ్ చేసినంత తేలిక కాదు సావిత్రిగారిలా నటించడమంటే' అని కామెంట్ చేశాడు

# సినిమాలకు రిటైర్మెంట్ ప్రకటించిన ప్రేమమ్ దర్శకుడు




ఆల్ఫోన్స్ పుతిరన్ ఈ పేరు చెబితే ఎవరూ గుర్తుపట్టకపోవచ్చు కానీ.. ప్రేమమ్ డైరెక్టర్ అంటే ఇట్టే గుర్తు పడతారు. నివిన్ పాలీ, మడోన్నా సెబాస్టియన్, సాయి పల్లవి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ప్రేమమ్. ఆల్ఫోన్స్ పుతిరన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. 2015లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. ఈ సినిమాలో సాయి పల్లవి చేసిన మలర్ పాత్ర ఆడియన్స్‌ను ఓ రేంజ్‌లో ఇంపాక్ట్ చేసింది. ఇక.. ఈ సినిమాతోనే తెలుగు ప్రేక్షకులు మలయాళం సినిమాలను చూడడం మొదలుపెట్టారంటే నమ్మక తప్పదు. ఇదిలా ఉంటే.. ఈ సినిమా దర్శకుడు ఆల్ఫోన్స్ పుతిరన్ సంచలన ప్రకటన చేశాడు. తాను డైరెక్షన్ నుంచి సినిమాల నుంచి రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశాడు. తనకు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో తెలుపుతూ.. నేను నా సినిమా, థియేటర్ కెరీర్‌ను ముగించుకుంటున్నాను. నాకు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉందని నిన్న తెలిసింది. ఈ విషయంపై ఎవరిని బాధ పెట్టాలి అనుకోట్లేదు. నా సినిమా కెరీర్‌ను ముగించినషార్ట్ ఫిల్మ్స్, వీడియోస్, సాంగ్స్ ఝులలో మూవీస్ చేస్తూ ఉంటాను. నాకు సినిమాల నుంచి దూరంగా పోవాలని లేదు. కానీ నాకు ఇంకో ఆప్షన్ లేదు. ఇక నేను

# బేబి కాంబినేషన్ వన్స్‌మోర్



సంపూర్ణేశ్ బాబుతో హృదయకాలేయం సినిమాతో రైటర్‌గా, నిర్మాతగా మంచి సక్సెస్ అందుకున్నాడు టాలీవుడ్ డైరెక్టర్ సాయిరాజేశ్ . ఈ ఏడాది ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కించిన బేబి సినిమాతో డైరెక్టర్‌గా సూపర్ బ్రేక్ అందుకున్నాడు. ఈ చిత్రం నిర్మాత ఎస్‌కేఎన్ సుల వర్షం కురిపించింది.
ఇప్పుడీ క్రేజీ కాంబోలో మరో సినిమా రాబోతుంది. సాయిరాజేశ్, ఎస్‌కేఎన్ కాంబోలో ప్రొడక్షన్ నంబర్ 4గా వస్తున్న
ఈ చిత్రం ఇవాళ గ్రాండ్‌గా లాంఛ్ అయింది. ఈ సినిమాకు మరోసారి రైటర్ కమ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించబోతున్నాడు సాయిరాజేశ్.

# జీవితం అంటే ఏంటో తెల్సింది..

**ఆ శరీరాకృతులంటే నచ్చవు :శృతిసనన్**



జీవితంలో అద్భుమైన క్షణాలు ఒక్కసారే వస్తాయి. ఆ ఫీలింగ్ గొప్పది. ఇటీవల జాతీయ అవార్డును రాష్ట్రపతితో అందుకున్నప్పుడు కలిగిన ఆనందాన్ని వర్ణించలేను. మరాఠీ రీమేక్ అయిన 'మిమి'లాంటి మహిళా ప్రాధాన్య పాత్ర 'మిమి రాథోర్' పాత్ర దొరకటం అదృష్టం. ఇందులో సరోగసి అమ్మగా నటించా. ఆ పాత్రకోసం ఎంతో కష్టపడ్డా" అన్నారు శృతిసనన్. టాలీవుడ్‌లో నటిగా పరిచయమై బాలీవుడ్‌లో ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న ఈ భామ ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. సరోగసి అమ్మగా నటించడం కోసం ఎంతో కష్టపడ్డా. ఆ సమయంలో బాగా తినేదాన్ని. ఆకలిగా లేకున్నా బలవంతంగా తినేదాన్ని. యోగా, కసరత్తులు వదిలేశా. 15 కిలోలు బరువు పెరిగా. ఆ కష్టం ఊరికే పోలేదు. తగిన గుర్తింపు దక్కింది. మిర్చిమ్యూజిక్ అవార్డ్స్, ఐఫా, ఫిల్మ్‌ఫేర్ అవార్డులతో పాటు జాతీయ అవార్డు దక్కడం అరుదైన గౌరవం. ఆనందం. ఇలాంటి అమోఘమైన, ఆనందకర, మధురమైన క్షణాలు నటిగా ఇంత త్వరగా వస్తాయని అయితే ఊహించలేదు. నేను సాధారణ అమ్మాయిని. చదువంటే ఇష్టం ఉండేది. ఇంజనీరింగ్ చదివా. డ్యాన్స్ అంటే పిచ్చి. సినిమాల్లోకి రావాలని ఉండేది. అయితే పేరెంట్స్ మాత్రం చదువు గొప్ప నమ్మకాన్ని ఇస్తుంది. కచ్చితంగా బిటెక్ చేశాక 'నీ ఇష్టం' అన్నారు. దీంతో బిటెక్ చదువుతున్నప్పుడే మోడలింగ్ చేశా. ఇంట్రోవర్ట్‌ను. తక్కువగా మాట్లాడే గుణం ఉండటం వల్ల కలిసి మాట్లాడే దాన్ని కాదు. ఉద్యోగావకాశాలు వచ్చాయి. నచ్చలేదు. కాన్ఫిడెంట్ మాత్రం సినిమాల్లో పేరు వస్తుందని ఉండేది. ఏదోటి నేర్చుకోవాలనే తత్వం నాది. దాదాపు ఏడేళ్లకు కెరీర్‌లో కాన్ఫిడెంట్ వచ్చింది. ఇంత స్థాయిలోకి రావటానికి కారణం కుటుంబమే. అమ్మానాన్నల ప్రోత్సాహమే. వారివల్లనే ఇంత ఎత్తుకు ఎదిగా. తెలుగులో 'నేనొక్కడినే' చిత్రంలో మహేష్‌బాబుతో కలిసి నటించే అవకాశం వచ్చింది. అదే సమయంలో టైగర్‌ష్రాఫ్‌కు జోడీగా బాలీవుడ్‌లోకి అడుగెట్టాను. ఏదైనా నేర్చుకోవాలనే ఉత్సాహం నాది.